



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
మార్చి 6, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## కొత్త ఏటీఎం తెలంగాణ: ప్రధాని మోదీ

'కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు ముఖాలు. ఈ పార్టీల మధ్య బలమైన అవినీతి బంధం ఉంది. దీని గురించి ప్రపంచం అంతా తెలుసు. మీరు తిన్నారు.. మేం కూడా తింటాం అన్నట్టుగా రెండు పార్టీల తీరు ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండిటిదీ ఒకే బాట.. అదే అబద్ధాలు.. దోపిడీ (ఝూట్.. లూట్)..'



ప్రధానమంత్రి 'నరేంద్ర మోదీ' ఈ రోజు (మంగళవారం) తెలంగాణలోని సంగారెడ్డిలో రూ.7200 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఇక్కడ జరిగిన కార్యక్రమంలో మోదీ ప్రసంగిస్తూ.. తెలంగాణ ప్రగతికి తన నిబద్ధతను వివరించారు. రాష్ట్రాల అభివృద్దే దేశాభివృద్ధి అనే స్ఫూర్తితో తాను పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణను 'గేట్‌వే ఆఫ్ సౌత్ ఇండియా' అని పిలవవచ్చని ఈ సందర్భంగా మోదీ అన్నారు. తెలంగాణలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని, గత పదేళ్లుగా తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కేంద్రం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ రోజు 140 కోట్ల భారతీయులు అభివృద్ధి చెందాలని దానికోసం నిర్ణయించుకున్నట్లు మోదీ వెల్లడించారు. తప్పకుండా 2047కు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి ఆధునిక మౌలిక సదుపాయాలు చాలా అవసరం. అందువల్ల, ఈ ఏడాది బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల కోసం కేంద్రం రూ.11 లక్షల కోట్లు కేటాయించింది. ఇందులో తెలంగాణ గరిష్ట ప్రయోజనం పొందాలని కేంద్రం



## మన సంస్కృతికి చిహ్నం చీరకట్టు

'శారీ వాకథాన్'లో గవర్నర్ తమిళిసై 'మహిళా బిల్లు' శుభాకాంక్షలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ఖైరతాబాద్ (హైదరాబాద్): చీరకట్టు అంటే భారతదేశ సంప్రదాయం, సంస్కృతికి చిహ్నం అని...చీర అంటే సంతోషం, గౌరవానికి చిరునామా అని గవర్నర్ తమిళిసై

(మిగతా 2వ పేజీలో)



## గొర్రెలు, చేపల పంపిణీ కథ తేల్చండి

### విజిలెన్స్ విచారణకు సీఎం ఆదేశం

ప్రాథమిక నివేదిక ఆధారంగా ఏసీబీకి ఇవ్వాలని ఆదేశాలు

ఏప్రిల్ నుంచి పాడి రైతులకు ప్రోత్సాహకం చెల్లింపు

అన్ని మండలాల్లోనూ వెటర్నరీ హాస్పిటల్ ఉండాలి

పశు సంవర్ధక శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: గొర్రెలు, చేపల పంపిణీ పథకాలు ప్రారంభమైనప్పటి నుంచి జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని విజిలెన్స్ అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు, లబ్ధిదారుల ఎంపిక, గొర్రెల కొనుగోలు, పంపిణీ జరిగిన తీరుపై దర్యాప్తు చేయాలని స్పష్టం చేశారు. విజిలెన్స్ అధికారుల ప్రాథమిక దర్యాప్తులో ఏవైనా అవినీతి, అవకతవకలు జరిగినట్లు గుర్తిస్తే, ఆ ఫైలును అవినీతి నిరోధక శాఖకు అప్పగించాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో పశు సంవర్ధక శాఖ, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇటీవల గొర్రెల పంపిణీకి సంబంధించిన నిధులను బినామీ పేర్లతో కొందరు ఉద్యోగులు సొంత ఖాతాలకు మళ్లించుకున్న కేసులో ఏసీబీ దర్యాప్తు గురించి సీఎం మాట్లాడుతూ శాఖాపరంగా వివరాలేమీ సేకరించలేదా అని పశు, మత్స్యశాఖ ఉన్నతాధికారులను ప్రశ్నించారు. 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో మొదటి విడతకు రూ.3955 కోట్ల రుణం ఇచ్చిన నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్సీడీసీ) రెండో విడత రుణం ఇవ్వకుండా ఎందుకు నిలిపివేసిందని అధికారులను నిలదీశారు. అప్పటికే ఈ పథకంపై కాగ్ అభ్యంతరాలను లేవనెత్తడం, అవకతవకలను గుర్తించిన నేపథ్యంలోనే ఎన్సీడీసీ రుణం ఇవ్వలేదని

(మిగతా 2వ పేజీలో)



## దీర్ఘకాలిక లక్ష్యంతోనే పొత్తు

భావసారూప్య శక్తులను కలుపుకొని పోవాలి

బీఎస్పీతో కలసికట్టుగా పనిచేసి ప్రజాభీష్టాన్ని నెరవేరుద్దాం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలతో భేటీలో కేసీఆర్

మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థిగా మరోమారు 'మన్నె'

హైదరాబాద్: ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా దీర్ఘకాలిక లక్ష్యంతోనే బీఎస్పీతో పొత్తు కుదుర్చుకున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం జరిగిన మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు లోక్‌సభ నియోజకవర్గాలకు చెందిన పార్టీ నేతలతో ఉమ్మడి భేటీలో కేసీఆర్ మాట్లా డారు. బీఎస్పీతో పొత్తుకు సంబంధించి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌తో జరిగిన చర్చలు, తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

**శక్తులను కూడదీసుకోవాలి**

'ప్రస్తుత పరిస్థితుల్లో మనం మన శక్తులను కూడదీసుకోవడం తోపాటు కలసి వచ్చే భావసా రూప్య శక్తులను కలుపుకొని పోవాలి. ఆ దిశగా మనం తీసుకున్న

(మిగతా 2వ పేజీలో)

## భారత్.. దేశం కాదు ఉపఖండం



ఒకే దేశం అయితే దేశమంతటా ఒకే భాష ఉండాలి

భరతమాత, జైశ్రీరామ్‌ను తమిళనాడు స్వీకరించదు

కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే భారతదేశ రాజ్యాంగమే ఉండదు

డీఎంకే సీనియర్ నేత ఎ.రాజా వివాదాస్పద వ్యాఖ్యలు

2లో



## జలాంతర మెట్రో

నేడే కోల్‌కతాలో నీటి అడుగున మెట్రో సేవలు ప్రారంభం

## మోదీ సర్కారుపై ఖర్గే సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ: రాజకీయ పార్టీలకు గుప్త విరాళాలందించే ఎలక్టోరల్ బాండ్ల అంశంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ సంచలన ఆరోపణలు చేసింది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా పార్టీలకు అందిన విరాళాల వివరాలు ఎన్నికల సంఘానికి(ఈసీ) అందించడంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) చేస్తున్న జాప్యానికి మోదీ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ జాతీయ అధ్యకక్షుడు మల్లిఖార్జున ఖర్గే మంగళవారం ఆరోపించారు. జాతీయ బ్యాంకును మోదీ ప్రభుత్వం రక్షణ కవచంలా వాడుకుంటోందన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ టర్మ్ జూన్ 16తో ముగుస్తుందనగా ఎస్బీఐ జూన్ 30దాకా గడువు కోరడమేంటని ఖర్గే ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా అత్యధికంగా అక్రమ లావాదేవీలు జరిపింది మోదీ బీజేపీయేనన్నారు. మార్చి 6వ తేదీకల్లా ఈసీకి బాండ్ల వివరాలందించాల్సిన ఎస్బీఐ డెడ్‌లైన్‌ను జూన్ 30 దాకా పొడిగించాలని తాజాగా సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. నిజానికి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు విరాళాలందించిన 44వేల434 కంపెనీలు, వ్యక్తుల వివరాలను సిద్ధం చేయడానికి 24 గంటల కంటే ఎస్బీఐకి ఎక్కువ సమయం పట్టదని నిపుణులు వాదిస్తుండటం గమనార్హం. కాగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పార్టీల పేరు మీద విడుదల చేసే ఎలక్టోరల్ బాండ్లను కంపెనీలు, వ్యక్తులు కొనుక్కుంటే రాజకీయ పార్టీల ఖాతాల్లో ఆ నిధులు జమవుతాయి. ఎవరు బాండ్లు కొనుగోలు చేస్తారనేది రహస్యంగా ఉంచుతారు. అయితే ఈ స్కీమ్‌లో పారదర్శకత లేదని దాఖలైన పిల్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని వాటి వివరాలను ఎన్నికల సంఘానికి వెంటనే అందించాలని ఎస్బీఐని ఆదేశించింది.



# మొక్కు శివలింగాన్ని ప్రతిష్టించిన మహర్షి శ్రీ రమణానంద











చౌటుప్పల్, వార్త మిర్రర్ : కోరిన కోరికలు తీర్చే 10 అడుగుల శ్రీ మొక్కు శివలింగాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా నాగిరెడ్డి పల్లి లోని శివ శక్తి శిరిడిసాయి అనుగ్రహా మహాపీఠం రమణేశ్వరం ఆవరణలో సిద్ద గురువు శ్రీ రమణానంద మహర్షి ప్రాణ ప్రతిష్ట చేశారు. ప్రారబ్ధ కర్మ వలన జీవితములో ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించని వారి కోరికలు తీర్చుటకు రమణేశ్వరంలో 10 అడుగుల శ్రీ మొక్కు శివలింగేశ్వరునికి కోరిక వెల్లడించి మొక్కు పెట్టుకున్న వారికి కోరిక నేరవేరిన తరువాత వచ్చి కృతజ్ఞతలో మొక్కు తీర్చుకునేందుకు అనువుగా ఈ మొక్కు శివలింగేశ్వరుడు భక్తుల పాలిట కొంగు బంగారమవుతుందని సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి వారు తెలిపారు. "ఆధ్యాత్మిక, ప్రాపంచిక అవసరాలను తీర్చే 4 1/2 అడుగుల నవదేవతా విగ్రహాలు" శ్రీ వరసిద్ధి గణపతి, శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ వరమహాలక్ష్మి, శ్రీ సర్వభోగ ప్రాప్తి శివలింగేశ్వర, శ్రీ విజయ దుర్గాదేవి, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ, శ్రీ నరసింహస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ శిరిడిసాయి విగ్రహాలు ఈ రోజు ప్రతిష్ఠించారు. ప్రతిష్ఠించిన విగ్రహాలకు నేత్రబంధనం చేసారు. ప్రతిష్ఠ చేసిన విగ్రహాలు సర్వశక్తులు పొందాలని హవనం చేసి దేవతలకు వివిధ ద్రవ్యాలను ఆహుతులుగా మహర్షి సమర్పిస్తూ వేదమంత్రాలను పఠించారు. ప్రతిరోజు పసందైన వంటలను వండి వార్చి భక్తులకు సంతృప్తికరంగా అన్నదానం చేస్తున్నారు .

# వ్యాయామం, యోగా, స్విమ్మింగ్ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోండి

### క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల శక్తిని పెంచుకోవచ్చు

### ఆరోగ్యం కోసం నడక కూడా మంచి సాధనమే











వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ : రోజు వ్యాయామం, యోగా, స్విమ్మింగ్ కానీ ఏదో ఒకటి చేస్తే ఆరోగ్య ప్రయోజనాలు, పుష్కలంగా ఉంటాయి. ప్రతిరోజు వ్యాయామం చేయడం వలన శరీరానికి అనేక రకాల ప్రయోజనాలు దొరుకుతాయి. రోజు వ్యాయామం మీ కండరాలకు ఆక్సిజన్ సరఫరా చేయడంతో మీ గుండె ఊపిరితిత్తులు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. అలసట లేకుండా కష్టపడి ఎక్కువసేపు పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మీ కండరాల బలం, ఓర్పు, కార్డియోవాస్కులర్ ఫిట్‌నెస్‌ను క్రమం టీవీగా పెంచాలి. తద్వారా మీ స్టామినా పెరుగుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల కండరాలు పెరిగి బలోపేతం అవుతాయి. మీరు మీ వ్యాయామాల తీవ్రతను రోజూవారీగా పెంచాలి. వివిధ రకాల వ్యాయామాలతో మీ శరీరానికి సవాళ్లు ఇవ్వడం ద్వారా మీ సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చు. రోజూ వ్యాయామం చేయడం, ముఖ్యంగా సైక్లింగ్, స్విమ్మింగ్ లేదా జాగింగ్ వంటివి గుండె, ఊపిరితిత్తులను బలపరుస్తాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. మీ గుండె రక్తాన్ని పంపింగ్ చేయడంలో మెరగవుతుంది. మీ కండరాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేయడంలో ఉపయోగపడుతుంది. దీంతో కండరాలు బలంగా అవుతాయి. రోజు వ్యాయామం చేయడం వల్ల ఆక్సిజన్‌ను శరీరం మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఏరోబిక్ వ్యాయామాలు లాంటివాటితో మరిన్ని ప్రయోజనాలు దక్కుతాయి. కండరాలకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తాయి. దీంతో మీ కండరాలు మరింత ప్రభావవంతంగా పని చేస్తాయి.మీ సాధారణ వ్యాయామాలతోపాటుగా మరికొన్ని చేర్చినట్టైతే.. మీ శరీరంలోని కండరాలు బలంగా తయారువుతాయి. దీంతో మీ స్టామినా ఎక్కువ అవుతుంది. మీరు బరువులు ఎత్తేటప్పుడు లేదా బరువు వ్యాయామాలు చేసేప్పుడు మీ కండరాలు అనుకూలిస్తాయి.

**గొల్లూరి గణేష్ సాగర్ వార్త మిర్రర్ స్టాఫ్ రిపోర్టర్ , యాదాద్రి భువనగిరి జిల్లా**

## సీఎం పీఆర్‌ఓగా మిర్యాలగూడ మండల వాసి వి.శ్రీనివాస్ రావు నియామకం



మిర్యాలగూడ, మార్చి 5:-( వార్త మిర్రర్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాసంబంధాల అధికారి (పీఆర్వో)గా సీనియర్ జర్నలిస్ట్ వి.శ్రీనివాసరావు (విఎస్ఆర్) నియమితుల య్యారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు మంగళవారం వెలువడ్డాయి. గత 20 యేళ్లు గా జర్నలిస్టు వృత్తిలో శ్రీనివాస్ ఉన్నారు. ఈటీవీ, మహా న్యూస్, బిగ్ టీవీ తో పాటు పలు సోషల్ మీడియా లో రిపోర్టర్, ప్రజంటర్ గా శ్రీనివాస్ పని చేశారు. శ్రీనివాస్ స్వస్థలం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామం. ఆయన నియామకం పై గ్రామస్థులు, మిర్యాలగూడ జర్నలిస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## ట్రాక్టర్ దొంగతనం నిందితుని పట్టివేతకోర్టుకు రిమాండ్

### ట్రాక్టర్ దొంగలించిన వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్న దేవరకొండ పోలీసులు

దేవరకొండ మార్చి 05 వార్త మిర్రర్ : వ్యవసాయ ట్రాక్టర్ దొంగతనం కేసులో నింది తుని పట్టుకొని కోర్టుకు అప్పజెప్పిన సంఘటన మంగళవారం నాడు దేవరకొండ పోలీసులు వివరాలను ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. దేవరకొండ వ్యవసాయ మా ర్కెట్ నందు దొంగతనమైన ట్రాక్టర్ విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా అట్టి దొంగతనం చేసిన నిందితుడు పులిజాల గణేష్ గ్రామం మైనంపల్లి ని ఎం. నరసింహులు సిఐ దేవరకొండ హాలియా పట్టణంలో పట్టుబడి చేసి అతని వద్ద దొంగి లించబడిన ట్రాక్టర్ ట్రాలీ స్వాధీనపరచుకోనైనది అట్టి నిందితుడిని అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచారు..ఇటు కేసులో దర్యాప్తు సహకరించిన కానిస్టేబుల్ తిరుపతయ్య హెూంగార్డ్ సింహాద్రి రాజారాం శంకర్ యాదయ్యలను సిఐ నరసింహులు అభినందించారు..




## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి5 : ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ కృపేష్ అధ్యక్షతన జరిగింది. వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు తమ వెంట తెచ్చుకున్న నివేదికలను చదివి వినిపించారు. ఎంపీపీ కృపష్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ పాలన అధికారులు ప్రజలకు జవాబు దారిగా పని చేయాలని ఆయన సూచించారు. పలు శాఖల పనితీరుపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటమ్మ, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాపరెడ్డి, తదితర అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నియోజకవర్గం కేంద్రంగానే అభివృద్ధి

### ఇంఛార్జీలకే పూర్తి బాధ్యతలు

### సీఎం రేవంత్ చొరవతోనే ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో వేగం

### మల్కాజిగిరి పార్లమెంటు నుంచి కాంగ్రెస్‌నే గెలిపించండి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



కాప్రా,వార్త మిర్రర్,మార్చ్05:రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలోనూ సమాంతర అభివృద్ధిని చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్టుగా తెలిపారు.ఎమ్మెల్యేలు లేని చోట ఆయా నియోజకవర్గాల పార్టీ ఇంఛార్జీలకే పూర్తి బాధ్యతలు ఇచ్చి అభివృద్ధి పనులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విచ్చేసి మాట్లాడారు.సీఎం రేవంత్‌రెడ్డి చొరవతోనే ఉప్పల్‌లో ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో వేగం పెరిగిందన్నారు. రెండేళ్లల్లో పూర్తి చేయాల్సిన కారిడార్ పనులు నాలుగేళ్లు అయిన ఎక్కడి పనులు అక్కడే ఉన్నట్టుగా తెలిపారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఇప్పుడు పనుల్లో వేగం పెరిగిందన్నారు.ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్లు ఇచ్చి ఆయా నియోజకవర్గాల ఇంఛార్జీల సమక్షంలోనే అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు.ఇవే కాకుండా ఉప్పల్ నియోజకవర్గంలో జంక్షన్ల అభివృద్ధికి సైతం నిధులను కేటాయించామన్నారు.రానున్న రోజుల్లో ఇందిరమ్మ కమిటీలను సైతం ఏర్పాటు చేయనున్నట్టుగా చెప్పారు.ప్రభుత్వాన్ని,పార్టీని సమన్వయం చేసుకుంటూ ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలోనే అభివృద్ధి,సంక్షేమ పనులను చేపట్టనున్నట్టుగా చెప్పారు.రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌కు అడ్రస్ ఉండదన్నారు.పదేళ్లు రాష్ట్రంలోని సంస్థలను,వ్యవస్థలను నాశనం చేసిందని దుయ్యబట్టారు.బీజేపీ అనేది క్యాడర్ లేని పార్టీ అన్నారు.ఈ రెండు పార్టీలకు పార్లమెంటు ఎన్నికలలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి గతంలో రేవంత్‌రెడ్డికి భారీ మెజారిటీ ఇచ్చారన్నారు. ఇప్పుడు రాబోయే ఎన్నికలలోనూ ఇదే తరహాలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో 16 ఎంపీ స్థానాలలో కాంగ్రెస్‌నే గెలువబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగరెడ్డి హరివర్ధన్‌రెడ్డి,ఉప్పల్,చెర్లపల్లి,కాప్రా కార్పొరేటర్లు మందముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి,స్వర్ణరాజ్ శివమణి,టీపీసీసీ ప్రతినిది తౌఫిక్,ఆగి రెడ్డి,సింగి రెడ్డి ధన్ పాల్ రెడ్డి, అంజి రెడ్డి,రాఘవ రెడ్డ,కృష్ణా రెడ్డి,సీత రామ్ రెడ్డి, రామ్ రెడ్డి ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి,ఉప్పల్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,లింగంపల్లి రామకృష్ణ,సుర్వి మురళి గౌడ్, తవిడబోన గిరిబాబు,పత్తి కుమార్,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,ఉమేష్ గౌడ్,బజారు జగన్ నాథ్, తెల్కల మోహన్ రెడ్డి,అమరేశ్వరి,వెంకటేశ్వర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు రఫీక్,బాకారం లక్ష్మణ్,శ్రీకాంత్ గౌడ్,విజయ్,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి, నాగశేషు ,లూకాస్,గరిక సుధాకర్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకానికి అర్హులైన వారు అప్లై చేసుకోండిలి

### యూత్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మహ్మద్ యూనుస్ పాషా"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 05 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మహ్మద్ యూనుస్ పాషా మీడియాతో మాట్లాడుతూ, గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి జీరో బిల్లు రానివారు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు తెల్లరేషన్ కార్డు,ఆధార్ కార్డు,విద్యుత్ కనెక్షన్ నెంబర్ జత చేసి ఏ ఈ మరియు ఈ ఆర్ ఓ ఆఫీసులో నమోదు చేసుకొని రసీదు పొందవచ్చును. తెలంగాణ గవర్నమెంట్ ఇటువంటి అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన వారందరికీ అందజేసే ప్రయత్నం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

## గుండెపోటుతో మృతిచెందిన కామ్రేడ్ పోచం పుల్లయ్యకీ జోహార్లు...జోహార్లు



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 05 :

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకులు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ "పోచం పుల్లయ్య తండ్రి వెంకట నరసయ్య (రేషన్ డీలర్)మంగళవారం రోజు ఉదయం గం.10.05 నిమిషాలకు ఆకస్మికంగా గుండెపోటు రావడంతో స్వగృహంలో పరమపదించినారు.వారి కుటుంబ సభ్యులకు మా యొక్క ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. మంగళవారం రోజే అంత్యక్రియ కార్యక్రమాలు మున్సిపల్ కేంద్రంలో నిర్వహించబడుననీ తెలిపారు . ఈకార్యక్రమంలో పురప్రముఖులు, వివిధ పార్టీల నేతలు హాజరై తుది వీడుకొలు పలికారు.



## మహా శివరాత్రి కి ముస్తాబు అవుతున్న శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 05 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం మార్చి ఎనిమిది (08)శుక్ర వారం నాడు మహా శివరాత్రి సందర్భంగా శివభక్తుల సౌకర్యార్థం ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండెగాని అయిలయ్య గౌడ్,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, శివాజీ యూత్ అధ్యక్షులు కోరే మల్లేశం, దేవాలయ మాజీ చైర్మన్ దొంతరబోయిన భాస్కర్,తవిటి రాములు, కల్వల రాములు, తవిటి వెంకటేశ్వర్లు, లోడి మహేష్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ దేవతలకు మొక్కులు తీర్చుకుంటున్న బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు అరుణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 05 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని గ్రామాల ప్రజలు మంగళవారం రోజున వారివారి గ్రామ దేవతలకు ఎల్లమ్మ శాఖ పెట్టి వారివారి మొక్కులు తీర్చుకున్నారు. మహాశివరాత్రి పండుగకు నెల ముందు నుంచి మహాశివరాత్రి వరకు వారివారి మొక్కులు తీర్చుకునే పండుగనే"గ్రామ దేవతలకు ఎల్లమ్మ శాఖ మొక్కులు తీర్చుకునే పండుగ"అని గ్రామాల్లోని ప్రజలు అంటుంటారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణాఉపేందర్ రెడ్డి,సంధ్య, లక్ష్మీ, విజయ, సుశీల, దేవమ్మ, తదితర మహిళ మణులు పాల్గొన్నారు.

## కొరటికల్ గ్రామ నివాసి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన :జోగు ఆంజనేయులు



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 05 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామానికి చెందిన జోగు అయిలయ్య-అబ్బసాయమ్మ కుమారుడు జోగు ఆంజనేయులు ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు.ఇటీవల వెలువడిన ఫలితాలలో జూనియర్ లెక్చరర్ (జే ఎల్),టిజిటీ, పిజిటీ లకి ఎంపిక కావడం జరిగింది.సోమవారం రోజున హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగినటువంటి కారుణ్య నియామకాల పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో జే ఎల్ ను ఎంపిక చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జోగు ఆంజనేయులు మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి వరకు, ఇంటర్మీడియట్ భువనగిరి లో, డిగ్రీ మరియు పిజి హైదరాబాద్ లో పూర్తి చేశానని అన్నారు. దళితుడైన నాకు ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు ఓపెన్ కేటగిరిలో రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ మూడింటిలో నేను జూనియర్ లెక్చరర్ ఎంపిక చేసుకోవడం జరిగిందని, కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చు అన్నదానికి ఇదొక నిదర్శనమని, కీ.శే మా నాన్న జోగు ఐలయ్య ఉంటే చాలా సంతోషించేవాడని ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సందర్భంలో తను లేకపోవడం చాలా బాధాకరమని భావోద్వేగానికి గురయ్యారు.ఉద్యోగానికి ప్రోత్సాహం అందించిన మా అమ్మకి ఈ ఉద్యోగం అంకితం అని, నాకు సహకరించిన కుటుంబ సభ్యులకు, నేను ఏప్పుడు రుణపడి ఉంటాను అని,గ్రూప్ వన్ క్యాడర్ ఉద్యోగం సాధించి మా కొరటికల్ గ్రామానికి జిల్లా స్థాయి లో మంచి పేరును తీసుకురావడమే తన లక్ష్యమని మాట్లాడటం జరిగింది.

## భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్నం శ్రీనివాస్ నియామకం



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 05 :

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన పట్నం శ్రీనివాస్ ని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియమించడం జరిగింది. ఈసందర్భంగా నూతనంగా బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన పట్నం శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కోసం విద్యార్థి దశ నుండి నేటి వరకు పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడుతూ ఏ ఎన్నికలలో అయినా బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తూ పార్టీ ఎలాంటి కార్యక్రమాలు ఇచ్చిన ప్రతి ఒక్క కార్యక్రమంలో పాల్గొంటూ హిందూ ధర్మ సాధన కోసం కృషి చేస్తూ పార్టీ కష్టకాలంలో కూడా పార్టీకి అండగా ఉన్నటువంటి నన్ను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కి బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లుకి ధన్యవాదాలు తెలుపుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు.



## పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం కృషి

### ఎంఎంటీఎస్ ఫేస్ టు రైలుకు నేరేడ్మెట్ లో ఘన స్వాగతం పలికిన కార్పొరేటర్ శ్రవణ్

వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి :

ఎంఎంటీఎస్ పేస్టు పనులలో గత రాష్ట్ర ప్రభుత్వం సహకరించకున్నా కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చొరవ తోనే కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా ను చెల్లించి ఎంఎంటీఎస్ పనులను పూర్తి చేసిందని మల్కాజ్‌గిరి డివిజన్ బిజెపి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎం.ఎం.టీ.ఎస్ ఫేస్ 2 లో ప్రారంభోత్సవంలో భాగంగా ఘట్కేసర్ నుండి లింగంపల్లి కి బయలు దేరిన మొదటి రైలుకు నేరేడ్మెట్ రైల్వే స్టేషన్ లో బిజెపి నాయకులతో కలిసి కార్పొరేటర్ శ్రవణ్ ఘన స్వాగతం పలికారు.రైలు వచ్చిన వెంటనే పూలు చల్లి స్వాగతం పలికి భారత్ మాతాకీ జై, నరేంద్ర మోడీ గారి నాయకత్వం వర్ధిలాలి, కిషన్ రెడ్డి గారి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శ్రవణ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో పేద మధ్య తరగతి ప్రజలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కేంద్రంలో తిరిగి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ప్రారంభోత్సవ ఏర్పాట్ల విషయంలోరైల్వే సికింద్రాబాద్ డివిజన్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని కార్పొరేటర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రైల్వే అధికారులు ప్రోటోకాల్ పాటించడం లో, స్థానికంగా ఏర్పాట్లు చెయ్యడం లో విఫలం అయ్యారని, దీన్ని రైల్వే ఉన్నంతధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాలింగం, డివిజన్ ప్రెసిడెంట్ ఓం ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ లు నందు యాదవ్, మురళి గౌడ్, సంతోష్, రవి, ప్రభు గుప్తా, కృష్ణ మూర్తి, అంజన్న, సుకేష్, శ్రీకాంత్, సుశీల, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఫరీద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫ్యాడ్ పెన్నులు పంపిణీ

ఆమంగల్ వార్త మిర్రర్ కస్తూర్బా గాంధీ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఎండి ఫరీద్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు 46 మందికి పరీక్ష సామగ్రి (ఎగ్జామ్ ప్యాడ్, పెన్స్) ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షలో మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. పాఠశాలకు మరియు తలిదండ్రులకు మంచి పేరును తేవాలని కోరారు. మరియు 10/10 వచ్చినవారికి 5000 రూపాయలు బహుమతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ పద్మజ్యోతి మరియు ఉపాధ్యాయులు బృందం ఆమనగల్లు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఎండి ఫరీద్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు జాజిమొగ్గల మహేష్, అబ్దుల్, రాహుల్, పవన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకానికి అర్హులైన వారు అప్లై చేసుకోండి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు



వలిగొండ వార్త మిర్రర్ మార్చి 5యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈ తాప రాములు మీడియాతో మాట్లాడుతూ, గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి జీరో బిల్లు రానివారు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు తెల్లరేషన్ కార్డు,ఆధార్ కార్డు,విద్యుత్ కనెక్షన్ నెంబర్ జత చేసి ఏ ఈ %ఽ% ఈ ఆర్ ఓ ఆఫీసులో నమోదు చేసుకొని రసీదు పొందవచ్చును, తెలంగాణ గవర్నమెంట్ ఇటువం టిఅద్భు తమైన పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన వారందరికీ అందజేసే ప్రయత్నం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను.



## నరసింహులు పల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభోత్సవం

### రోడ్డు పనులను ప్రారంభించిన స్పెషల్ ఆఫీసర్ నాగరాణీ

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి5 సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని నర్సింహులపల్లె గ్రామంలో 5 లక్షల రూపాయతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశానుసారం 5 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్ పనుల ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ నాగరాణి ఎంపిటిసి సభ్యులు కొలిపాక రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి,పీఆర్ ఏ ఈ సమ్మయ్య పంచాయతీ సెక్రెటరీ కొంపల్లి వంశీధర్, శాఖ అధ్యక్షులు కుంట శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సందేశ్ కాళీ సంఘటన నిందితులను ఉరితీయాలి

### బాధితులకు న్యాయం చేయాలి

### ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేక్ వర్ధన్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 5 అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో సందేశ్ కాళీ ఘటనకు నిరసనగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట టిఎంసి ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ బీరకాయల వివేక్ వర్ధన్ మాట్లాడుతూ" సందేశాఖాలీ ప్రాంతంలోని మహిళలు జిహాదీ గ్రూపు ద్వారా లైంగికంగా దోపిడీకి గురవుతున్నారు,వారి గుర్తింపును ఉల్లంఘిస్తున్నారు బాధిత మహిళల్లో చాలా మంది అత్యంత వెనుకబడిన మరియు షెడ్యూల్డ్ తరగతులకు చెందినవారు. సందేశ్ ఖాలీ స్త్రీద్వేషానికి వ్యతిరేకంగా నిలబడటం మన బాధ్యత. గత కొన్ని రోజులుగా దేశం అంతా చర్చనీయాశమైన ఘటన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని తృణమూల్ కాంగ్రెస్ అధికార పార్టీ నాయకులు, షాజహాన్ షేక్,అతని అనుచరులు అధికారాన్ని అడ్డు పెట్టుకొని సందేశ్ ఖాలీ ఒక మారు మూల గిరిజన తెగ ప్రాంతంలోని ప్రజల పై దాడులు,అక్రమ భూ కబ్జాలు, మహిళలపైన లైంగిక దాదులు చేయడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేక్ వర్ధన్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మహిళలను ఒక లైంగిక యంత్రాలుగా చూస్తూ, పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని అధికార పార్టీ నాయకులు మహిళలను వివిధ రకాలుగా వేధిస్తూ పార్టీ కార్యాలయాలకు రప్పించుకొని మరి హత్యాచారాలు చేయడం యావత్ సమాజం సిగ్గుతో తలదించుకునే దుస్థితి అన్నారు.మమతా బెనర్జీ ఒక మహిళ ముఖ్యమంత్రి అయినటువంటి రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం అనేది సిగ్గుచేటు అని కొన్ని సంవత్సరాల తరబడి మహిళలను, పేద ప్రజలను పీడిస్తున్న అధికార పార్టీ నాయకుల పైన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించకపోవడం వెనుక ఉన్న కారణం ఏమిటని ప్రశ్నించారు.ఈ సంఘటనను యావత్ సమాజం ప్రశ్నిస్తుందని, సందేశాఖాలీ సంఘటన పైన వెంటనే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, సందేశాఖాలీలో తృణమూల్ కాంగ్రెస్ నాయకుల అసహ్యకరమైన మనస్తత్వానికి బలైన మహిళల ఆగ్రహానికి విద్యార్థి పరిషత్ ద్వారా స్వరం ఇస్తూ నేడు మార్చి 5, 2024న రాష్ట్రంలోని విద్యాసంస్థలలో టీ ఎం సి దిష్టిబొమ్మ దహనం చేస్తూ నిరసన తెలుపడం జరుగుతుంది, అందులో భాగంగా మంగళవారం రోజున నిరసన తెలపడం జరిగింది" అన్నారు. ఈ కార్యక్రమంలో స్ ఫ్ డి జిల్లా కన్వీనర్ ప్రణయ్, ప్రభుత్వ కళాశాల కార్యదర్శి పరశురాం, స్వప్న,శృతి, ప్రవీణ్,విద్యార్థులు పాల్గొన్నారు.




# అర్హులైన వారికి భూమి కేటాయించాలని

## బెజ్జంకి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట దళితుల ధర్నా

## మద్దతు తెలిపిన బెజ్జంకి మండల బిజెపి నాయకులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 5,

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గూడెం గ్రామానికి చెందిన కొంత మంది దళితులు 6 వరోజు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష చెపట్టారు. ఈ యొక్క నిరాహార దీక్షకు బెజ్జంకి మండల బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూ పంపిణిలో భాగంగా భూమి కొనుగోలు చేసి అర్హత లేని వారికి కట్ట బెట్టిందని ఆరోపించారు.కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై విచారణ చేసి అనర్హులను గుర్తించి అర్హులకు భూములను కేటాయించాలని తెలిపారు. దళితులు మట్లాడుతూ మాకు న్యాయం జరిగేయంత వరకు ధర్నా ఇలాగే కోనసాగి స్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి,చాడ వెంటకరెడ్డి ,దళితులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# శతాబ్దానికి ల్యాండ్ మార్క్ యాదాద్రి టెంపుల్,, కెసిఆర్ సంకల్పం, రాతి శిల్ప సౌందర్యం

## యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ,ర్యాకల శ్రీనివాస్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దివ్య క్షేత్రంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ మిత్రులతో కలిసి ఆలయాన్ని సందర్శించి, లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, శతాబ్దానికే ల్యాండ్ మార్క్, యాదాద్రి టెంపుల్, కేసీఆర్ సంకల్పం రాతి శిల్ప సౌందర్యాన్ని వీక్షిస్తున్న భారతదేశ ప్రజలు అని అన్నారు ,యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆరాధిస్తే రాష్ట్ర ప్రజలకు శుభం కలుగుతుందని తెలిపారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయ పరిసరాలలోని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశ నలుమూలల నుంచి వచ్చే ప్రజల కు వేసవి కాలంలో తగిన ఏర్పాటు చేయాలని కోరారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



## శివస్వాముల ఇరుముడి కార్యక్రమంలో. సి ఎల్ శ్రీనివాస్ యాదవ్

వార్త మిర్రర్ ఆమనగల్ చీపునుంతల గ్రామంలో శివస్వాములు 41 రోజులు మండల దీక్ష పూర్తిచేసుకుని ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపడి పూజ కార్యక్రమం శివస్వాములు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ . శ్రీనివాస్ యాదవ్ పాల్గొని స్వామి వారికి అభిషేకం చేసి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని 5,000 (ఐదువేల రూపాయలు) అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల బాలకుమార్ గౌడ్ స్వామి,జంగయ్య స్వామి,నారాయణ స్వామి,రమేష్ స్వామి,బాలకృష్ణ గౌడ్ స్వామి,నర్సింహ స్వామి,మహేందర్ గౌడ్ స్వామి,రామకృష్ణ స్వామి,మహేష్ స్వామి,దినేష్ స్వామి,శివ స్వామి,అభినవ్ గౌడ్ స్వామి,ప్రభాకర్ స్వామి,అయోధ్య స్వామి,కృష్ణయ్య స్వామి,నర్సింహ స్వామి,ప్రశాంత్ స్వామి, శేఖర్ గౌడ్,బ్రహ్మచారి,రాజు పాల్గొన్నారు.



## సింగారావుపేట బిజెపి గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా పుప్పాల రాజిరెడ్డి నియామకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 5

రాయికల్ మండలం సింగారావుపేట గ్రామ శాఖ బిజెపి నూతన అధ్యక్షునిగా శ్రీ పుప్పాల రాజిరెడ్డి ని నియమించిన రాయికల్ మండల అధ్యక్షుడు అన్నవేని వేణు... ఇట్టి నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు శ్రీరామ్ గౌడ్, సింగిరెడ్డి రాజేందర్ రెడ్డీ,కార్యదర్శి లు గొడ్డండ్ల రాజశేఖర్, ఏనుగు రవీందర్, నాయకులు కంటే భూమేష్, గాజోజి లక్ష్మణ్, కోరిపు రమేష్, ముడపెల్లి వేణు, అరిపెల్లి శంకర్, గుగ్గిల్ల శివ, చిన్నరెడ్డి, మధు, రాకేష్, రాజేష్, ప్రతాప్ రెడ్డీ, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న వేల్పుల శంకర్ ను సన్మానించిన

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 5

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చెందిన వేల్పుల శంకర్ పీహెచ్ డీ పూర్తి చేసిన సందర్భంగా ఆయనకు ఉస్మానియా యూనివర్సిటీ పీజీ, పిహెచ్.డి అవార్డును ఇచ్చిన సందర్భంగా వేల్పుల శంకర్ ను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సామజిక కార్యకర్త,దళిత నాయకులు వేల్పుల శంకర్ ను మంగళవారం రోజున శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమాన్ని నిర్దేశించి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ నుండి తెలుగు ఓరియంటల్ విభాగంలో వేల్పుల శంకర్ డాక్టరేట్ పట్టా పొందడం అభినందనీయమని సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలని ప్రజలకు ఉపయోగపడే అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.



## నూతన డి.ఎస్.పి, సిఐలను కలిసిన పినపాక నియోజకవర్గం ప్రెస్ క్లబ్ సభ్యులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 05(వార్త మిర్రర్):

నూతనంగా మణుగూరు డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, సిఐ సతీష్ కుమార్ లను మణుగూరు, పినపాక నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బోగా ఓదెలు, ప్రధాన కార్యదర్శి కనుక రమేష్, గౌరవ అధ్యక్షుడు గుండు నరసింహమూర్తి ఆధ్వర్యంలో అధికారులకు పుష్పగుచ్చాలు మంగళవారం అందజేశారు. నూతన అధికారులతో స్థానిక స్థితిగతులపై వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. స్థానిక స్థితిగతులపై అవగాహన కోసం అందరితో సంప్రదించి ప్రజలందరికీ న్యాయం జరగడం కోసం పోరాడుదాం అన్నారు. సమస్యలు వస్తే నేరుగా పోలీసులను సంప్రదించాలన్నారు. ముఖ్యంగా మణుగూరు సబ్ డివిజన్ లో యువత చెడు మార్గంలో నడుస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు రమేష్, నరసింహారావు, వెంకట్ రెడ్డి, గోపి, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ తోనే సాధ్యం

## గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన జీడి సంపత్ గౌడ్

వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని మల్కాజ్గిరి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీడి సంపత్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా మంగళవారం డివిజన్ పరిధిలోని కుమ్మరి బస్తి,ఓల్డ్ మల్కాజిగిరి ప్రాంతాలలో గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించి అర్హులైన లబ్ధి దారులకు ట్రాన్స్ కో సిబ్బందితో కలిసి జీరో బిల్లును అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీల పథకాలను దశలవారీగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు విశ్వాసం కలిగిస్తుందన్నారు. అలాగే 500 కే గ్యాస్ సిలిండర్ పథకం కూడా అమలులోకి రావడం పేదలకు మరింత ఊరట ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నగేష్ గౌడ్,అరుణ్ గోగికర్,అశోక్,ప్రవీణ్ పాల్గొన్నారు.



## కుటుంబ వ్యవస్థ తోనే భారతదేశానికి గుర్తింపు

## సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 5ప్రపంచంలోని ఏ దేశంలో లేని విధంగా ఉన్న మన కుటుంబ వ్యవస్థనే భారత దేశ గుర్తింపుకు కారణమని, ఆ కుటుంబ వ్యవస్థను విచ్ఛిన్నం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో మంగళవారం కుటుంబ సమ్మేళనాన్ని నిర్వహించారు. జగిత్యాల మండలం పొరండ్ల భీమన్న దేవాలయం ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో కూడా మనలాంటి కుటుంబ వ్యవస్థ ఉండదని తెలిపారు. అందుకే ప్రపంచ దేశాలు భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలవైపు మొగ్గు చూపుతున్నారని వివరించారు. ప్రాచీన కాలం నుండి కుటుంబంలో గోమాత కూడా ఒక భాగమని, కుటుంబ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి గోమాత మూలమని తెలిపారు. సమాజంలో కులపరమైన వ్యత్యాసం లేకుండా సామాజిక సమరసత వైపు అడుగులు వేయాలని సూచించారు. సమాజంలోనీ కులాలు మన సామాజిక అవసరాలు తీర్చడం కోసం ఏర్పడ్డాయే తప్ప సమాజాన్ని విభజించడానికి కాదని తెలిపారు. రామాయణ కాలములో ఎలాంటి కుల వివక్షత లేదని, దానికి శ్రీరామచంద్రుడే నిదర్శనమని తెలిపారు. కుల వివక్షత లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమరసతా వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు కనికరము లచ్చన్న మాతృమూర్తి శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హెూమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, కార్యదర్శి సోమిరెడ్డి భూమరెడ్డి, గీత ఆశ్రమ నిర్వాహకులు వేముల రాజిరెడ్డి, అశోక్ రావు, వేముల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ సన్నాహక సమావేశం

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 5యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సి ఎన్ రెడ్డి కాంప్లెక్స్ లో నాగెల్లీ సుధాకర్ గౌడ్ అధ్యక్షతన నూతన అధ్యక్షుని ఎన్నిక కొరకు సన్నహక సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా మండల ఇంచార్జి చందా మహేందర్ గుప్తా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి గౌడ్ జిల్లా సెక్రెటరీ కొప్పులయాదిరెడ్డి,అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, టెలికం బోర్డు మెంబర్ దంతూరి సత్తయ్య గౌడ్,స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్,సీలోజు శ్రీరాములు,కనతాల అశోక్ రెడ్డి,బంధారపు రాములు,బోల్ల సుదర్శన్,బచ్చు శ్రీనివాస్,మైసొల్ల మచ్చ గిరి,మారోజు అనిల్ కుమార్,ఎలిమినేటి వెంకటేశం,అప్పిశెట్టి సంతోష్,మంద నరసింహ,దయ్యాల వెంకటేశం,రేగురి అమరేందర్, కందుల తానిషా గౌడ్,పోలు నాగయ్య,గండికోట హరికృష్ణ,మాటూరి శివ,బుంగమట్ల మహేష్, బర్ల మల్లేశం, బైరు మల్లేశం,కందికట లక్ష్మణ్ గౌడ్,నాగరాజు, గోల్కొండ అశోకు, పిన్నింటీ నరేందర్ రెడ్డి,మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వింజపల్లి గ్రామంలో తమ్ముడుని నరికి చంపిన అన్నా



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 5

సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిధిలోని వింజపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ముల భూ తగాధాల విషయంలో గోడవపడేవారు. తండ్రి ఇచ్చిన ఆస్తిని పంచుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు. వ్యవసాయ భూములలో బావి మాత్రం ఒకటిగా ఉన్నందువలన ఇద్దరి మధ్య నీటి విషయంలో గొడవ పెద్ద ఎత్తున జరగడంతో మంగళవారం రోజున సుమారు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో తమ్ముడు కొమ్ముల శ్రీనివాస్ రెడ్డి ని అన్నా తిరుపతి రెడ్డి తమ్ముడి మెడపై రెండు సార్లు గొడ్డలితో నరకడంతో తమ్ముడు అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలున్నారు. కొడుకు మూడు సంవత్సరాలు, బిడ్డ రెండు సంవత్సరాలు. విషయం తెలుసుకున్న హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ ,కోహెడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.



## నీటి ఎద్దడి నివారణ కోసం డివిజన్ కు కోటి రూపాయలు విడుదల చేయాలి

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్05: ఉప్పల్ నియోజకవర్గం లోని పది డివిజన్లకు మంచినీటి సమస్య పరిష్కారం,నీటి ఎద్దడి కోసం కోటి రూపాయల చొప్పున నిధులు విడుదల చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఖైరతాబాద్ లోని జలమండలి కార్యాలయంలో ఎండి సుదర్శన్ రెడ్డిని కలిసి ఉప్పల్ నియోజకవర్గం లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని చర్చించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉప్పల్ నియోజకవర్గంలో నీటి సమస్య రాకుండా చూడాలని,ప్రతి డివిజన్ కు కోటి రూపాయలు మంజూరు చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించిన విషయాల పై చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఎండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి,బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ప్రభుదాస్,గ్రేటర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సాయిజన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పిఎసిఎస్ ఛైర్మన్ గా కొల్లు రామారావు ఏకగ్రీవ ఎన్నిక

నడిగూడెం,మార్చి,5 (వార్త మిర్రర్)

నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఛైర్మన్ గా మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కొల్లు రామారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కోఆపరేటివ్ అధికారి పద్మ తెలిపారు. మంగళవారం వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో సంఘం ఛైర్మన్ ఎన్నికకు ఉదయం 11 గంటలకు ఎన్నికల నోటిఫికేషన్ ద్వారా షెడ్యూల్ వెలువడిన అనంతరం ఏర్పాటు చేసిన సంఘ డైరెక్టర్ ల సమావేశంలో ఛైర్మన్ అభ్యర్థి గా కొల్లు రామారావు నామినేషన్ వేయగా డైరెక్టర్ బీరవెల్లి సుధాకర్ రెడ్డి ప్రతిపాదించడంతో,డైరెక్టర్ భూమా పద్మ బలపరిచారు. నామినేషన్ పరిశీలించిన అనంతరం ఛైర్మన్ పదవికి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయటంతో కొల్లు రామారావు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ప్రకటించి నియామక పత్రం అందజేశారు. నూతన ఛైర్మన్ గా ఎన్నికైన కొల్లు రామారావు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకౌంటెంట్ కే పద్మజ, సంఘ డైరెక్టర్లు,సీఈఓ ఎలమందరావు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# గత నెల ఇంజాపూర్ లో దారుణ హత్య గావించ బడిన ఎరుకల లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు బెదిరింపులు

**ఆమె కుటుంబ సభ్యులను చంపేస్తామని ఫోన్లో**

**బెదిరింపులకు పాల్పడుతున్న లక్ష్మమ్మ ను హత్య చేసిన నిందితుడి బావలు**

**వనస్థలిపురం పోలీసులని మొర**

**పెట్టుకున్న మృతురాలు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు**



ఎల్బీనగర్ ,5 ఫిబ్రవరి గత నెల వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోలోని ఇంజాపూర్ గ్రామ పరిధి లో సొంత అన్న కొడుకు తన మేనత్తను దారుణంగా హత్య చేసిన సంఘటన తెలిసింది. మృతురాలు ఎరుకల లక్ష్మమ్మ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడు మాధగోని రాజు గౌడ్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. అయితే అప్పటి నుండి జైలులో ఉన్న నిందితుడు మాధవోని రాజు గౌడ్ సొంత బావలు అనంతుల శ్రీరాములు గౌడ్ ,అనంతుల జంగయ్య గౌడ్ , అనంతుల కోటయ్య గౌడ్ లు ప్రతిరోజు తమను ఫోన్లో బెదిరిస్తున్నారని మృతురాలు లక్ష్మమ్మ భర్త ఎరుకల సత్తయ్య , కొడుకు కిరణ్ కుమారులు మొర పెట్టుకున్నారు.వనస్థలిపురంలో ఏసీపి కార్యాలయం ఆవరణంలో వారు మాట్లాడుతూ తమ తల్లిని చంపిన నిందితుడు మాధగోని రాజు కుటుంబ సభ్యులు తమను చంపేస్తామని బెదిరిస్తున్నారని, తమకు ప్రాణహాని ఉందని పోలీస్ ఉన్నతాధికారులు తమకు రక్షణ కల్పించాలని కోరారు. లక్ష్మమ్మను దారుణంగా హత్య చేసిన రాజును మరింత కఠినంగా శిక్షించాలని కోరారు. తమను ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతున్న అనంతుల శ్రీరాములు, జంగయ్య, కోటయ్యలను వెంటనే అరెస్టు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వారికి అండగా నిలిచిన ఎల్ బి నగర్ బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు జోగు రాములు, వైయస్సార్ తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషారాణి లు మాట్లాడుతూ మృతురాలి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు పోలీసులు వెంటనే రక్షణ కల్పించి వీరిని బెదిరింపులకు పాల్పడుతున్న నిందితుని భావలను వెంటనే అరెస్టు చేయాలని వారు పోలీసు ఉన్నత అధికారులను కోరారు. లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆటంకం కలిగిన వారి పట్ల ఎలాంటి దాడులు జరిగినా అందుకు పూర్తి బాధ్యత నిందితుడు రాజు గౌడ్ తో పాటు వారిని బెదిరింపులకు పాల్పడుతున్న వారే కారకులు అవుతారని గుర్తు చేశారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్05:అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్స్ ఆధ్వర్యంలో అనుపురం కమ్యూనిటీ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 25 మంది స్త్రీలకు వంటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ అనిత(అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ తెలంగాణ ఫారెన్సిక్ విభాగం) ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారం ప్రదానం చేసి సంస్థ చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి తెలుసుకొని సంస్థ అధ్యక్షురాలు ధేరం ఉషాని,అభయ సభ్యులని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విచ్చేసి కొంతమంది మహిళలకు సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూషన్ చేసి వివిధ రంగాలలో స్త్రీలకి రకరకాలుగా సహాయం అందిస్తున్న వారిని ప్రోత్సహిస్తున్న అభయ సంస్థని కొని ఆడారు.అనుముల నరసింహారెడ్డి అభయ చేస్తున్న కార్యక్రమాలను ప్రోత్సహించాలని తమ వంతు సహాయంగా ఓల్డ్ ఏజ్ హోమ్ కి రెండు బెడ్లు కూడా డొనేట్ చేశారు.అభయ సంస్థ వాళ్ళు మహిళల అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ కార్పొరేటర్ కొత్త రామారావు,పావని,ఎం.అనిత జడ్పిటిఎస్ శామీర్పేట్,ప్రణీత మున్సిపల్ చైర్మన్,జలంధర్ రెడ్డి,డాక్టర్ అవినాష్ విచ్చేసి సంస్థ చేస్తున్న కార్యక్రమాలను అభినందించి మున్ముందు కూడా మహిళలకు చేయూతగా ఉండాలని కోరారు. సంస్థ తరఫున ఈవని శేష ఫౌండర్,ఎం.సుచిత్ర రెడ్డి,కే.తులసి అలివేణి,అపర్ణ,గౌరీ,ఝాన్సీ, ఇందిర,హేమ, భాను, రత్న, నాగలక్ష్మి,షకీలా తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ నేషనల్ మ్యానిఫెస్టో మెంబర్ రాంచంద్ర రావు ని కలిసిన యం.నర్సింగ్ రావు

**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**

**ధోభీలను ఎస్సీ జాబితాలో చేర్చుతామని**

**నేషనల్ బీజేపీ మ్యానిఫెస్టోలో పెట్టాలని విజ్ఞప్తి-గోపి రజక**

హైదరాబాద్, మార్చి 5 ( వార్త మిర్రర్): హైదరాబాద్ బీజేపీ పార్టీ ఆఫీసులో మంగళవారం మాజీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, బీజేపీ నేషనల్ మ్యానిఫెస్టో మెంబర్ రాంచంద్ర రావు ని తన చాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే ఓబిసీలుగా ఉన్న 11 రాష్ట్రాలు ,6 కేంద్రపాలిత ప్రాంతాలను ఎస్సీ జాబితాలో కలుపుతామని కేంద్ర బీజేపీ మ్యానిఫెస్టోలో పెట్టెలా తమరు చొరవ తీసుకుని ధోభీ కులస్తులకు న్యాయం చేసేవిధంగ చూడాలని కోరారు.బీజేపీ నేషనల్ మ్యానిఫెస్టో మెంబర్ రాంచంద్ర రావు మాట్లాడుతూ తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ ఇచ్చిన మెమోరండంను బీజేపీ కేంద్ర మ్యానిఫెస్టో చైర్మన్ కు పంపుతూ ఎస్సీ జాబితాలో చేర్చేవిధంగా చైర్మన్ తోపాటు మిగతా మెంబర్స్ కు విషయాన్ని చేరవేస్తానని వారు హామీ ఇచ్చారు. అందుకు రాంచంద్ర రావు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.






## సిటీ సబర్బన్ మోకిల నుండి శంకర్‌పల్లి వరకు పొడిగించాలి: సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మున్సిపల్ చైర్మన్ గండేటి రాజేష్ గౌడ్

శంకర్‌పల్లి: మార్చ్ 05 : ( వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి నుండి మెహిదీపట్నం వరకు వెళ్లే ఆర్టీసీ సిటీ సబర్బన్ సేవలో మోకిల నుండి శంకర్‌పల్లి వరకు విస్తరించాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ గండేటి రాజేష్ గౌడ్ పేర్కొన్నారు. శంకర్‌పల్లిలో రాజేష్ గౌడ్ మాట్లాడుతూ శంకర్‌పల్లి మున్సిపల్ మరియు మండల కేంద్రం నుంచి చాలా మంది ఇంజనీరింగ్, డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు, ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులు కూడా శంకర్‌పల్లి నుంచి హైదరాబాద్ వరకు జర్నీ చేసే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఆర్టీసీ బస్సులు మోకిల వరకే సిటీ సబర్బన్ ఉండడంతో మరి బస్సు పాసులు తీసుకుని అవకాశం లేకుండా పోయింది. శంకర్‌పల్లి నుంచి మోకిల వరకు కేవలం ఆరు కిలోమీటర్ల కి మెట్రో బస్సుకి రూ. 30 చెల్లించాల్సిన పరిస్థితి. కాబట్టి మోకిల నుంచి శంకర్‌పల్లి వరకు సిటీ సబర్బన్ లిమిట్ ను పెంచగలిగితే చాలా మంది విద్యార్థులకు, చిరు వ్యాపారులకు ఆర్థికంగా అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది, కానీ పురుషులకు కనీసం సబర్బన్ సిటీ సబర్బన్ లిమిట్ పెంచగలిగితే చాలా మందికి లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. కాబట్టి ఈ విషయంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఆలోచనలు చేసి ప్రజలకు అనుకూలంగా ఉండేటట్టు మోకిల వరకే ఉన్నటువంటి సౌకర్యాన్ని శంకర్‌పల్లి వరకు పొడిగించాలని రాజేష్ గౌడ్ కోరారు.



## ఇంటర్మీడియట్ కేంద్రాలను తనిఖీ చేసిన తాసిల్దార్

వార్త మిర్రర్ శంషాబాద్ శంషాబాద్ లో జరుగుతున్న ఇంటర్ పరీక్షల తీరును ఆర్ ఐ సంజీవతో కలిసి శంషాబాద్ ఎమ్మార్వో నాగమణి ఇంటర్మీడియట్ జరుగుతున్న పలు కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహిస్తున్న సెంటర్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆమె ఆదేశించారు



## రాష్ట్రంలో టీటీడీపీకి భవిష్యత్తు ఉంది

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్05:రానున్న రోజుల్లో రాష్ట్రంలో టీటీడీపీకి మంచి భవిష్యత్తు ఉందని వాణిజ్య విభాగం అధ్యక్షుడు వెలివెల దుర్గారావు అన్నారు.ఎన్టీఆర్ భవన్ లో జరిగిన "తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం"రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆయన కార్యకర్తలతో చర్చించారు.రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెలువెల దుర్గారావును కాప్రా కు చెందిన టిటిడిపి సీనియర్ నాయకులు పిజికే మూర్తి సన్మానించారు.




## తాగు నీరు సాగు నీరు పై ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలి

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 5రాయికల్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు లావుద్యా సంధ్యారాణి సురేందర్ నాయక్ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ హాజరయ్యారు. రాయికల్ మండల ప్రజా ప్రతినిధులు,అధికారులు ఎమ్మెల్యే కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగు నీరు సాగు నీరు పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి...ప్రజలకు,రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని అన్నారు.ఈ మద్యకాలం లో నియోజకవర్గం లో చూస్తే నీటి కొరత వచ్చే ప్రమాదం పొంచి ఉందని అన్నారు..గత 100 ఎండ్ల లో కురవని వర్షాలు గత జూలై లో కురిశాయి...ఏప్రిల్ మే నెలల్లో ఎండలు అధికంగా ఉండే అవకాశం ఉందని... ఎస్ఆర్ఎస్పి జోన్ 1 లో ఏప్రిల్ 10 వరకు పంటలకు కెనాల్ ద్వారా నీరు ఇవ్వాలి...అన్ని చెరువులు నింపే ప్రయత్నం చేయాలి అని,చివరి ఆయకట్టు కు నీరు ఇవ్వాలి అని తీర్మానించారు..మిషన్ భగీరథ పథకం తో గ్రామాల్లో వేల నూతన ట్యాంక్ లు నిర్మాణం...మిషన్ భగీరథ వాటర్ క్లోరినేషన్ పై ఇష్టారీతిన మాట్లాడటం ప్రతిపక్షాలకు తగదు..ప్రతి ట్యాంక్ ను ఎక్కడికక్కడ క్లోరినేషన్ చేసుకోవచ్చు....ఇది అధికారుల భాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అశ్విని జాదవ్, ఎంపీఓ సుష్మ,ఎమ్మార్వో ఖయ్యూం, వైస్ ఎంపీపీ మహేశ్వరావు, పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి,ముత్యం రెడ్డి,కో ఆప్షన్ యంఎ ముఖీద్, ఎంపీటీసీ లు దొంతి నాగరాజు ,మోర విజయలక్ష్మి వెంకటేష్, మందుల శ్రీనివాస్, మహేష్,అధికారులు పాల్గొన్నారు.



## గృహ జ్యోతి రాని పట్టణవాసులు మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకోవచ్చు

**మున్సిపల్ చైర్మన్ గారు భార్గవ్**

మిర్యాలగూడ, మార్చి 5:-( వార్త మిర్రర్) గృహజ్యోతి రాని వారికి తిరిగి ఆన్లైన్ కు మిర్యాలగూడ మున్సిపాలిటీలో 12 బృందాలు విద్యుత్ వినియోగదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏ కారణం వల్ల లబ్ది చేకూరకుంటే పట్టణ ప్రాంత వాసులు మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. దరఖాస్తు దారులు వచ్చి ఆన్ లైన్ చేసుకుందామనుకుంటే పోర్టల్ లాగిన్ కాకపోవడంతో దరఖాస్తులు తీసుకుంటున్నారన్నారు. కంప్యూటర్ రసీదు మాత్రం ఇవ్వడం లేదని పోర్టల్ లాగిన్ అయిన తర్వాత ఇస్తారని తెలిపారు. 1, 2, 3, %ఎ%4 వార్డులు సిఓ సరిత, 33,34,35,45 వార్డులు సిఓ ఎం. శ్రీనివాస్, 5,15,16,17 సిఓ ఎం. భవాని, 18,19, 36,37 వార్డులు ఎస్.సైదులు, 20,46, 47 సంధ్యారాణి సీనియర్ అసిస్టెంట్, 6,7,21, 22 రానా ప్రతాప్ సిఓ, 8,9, 10,11 సిలర్ జానీ మెప్మా, 12,13,14,31, 32 వెంకటేశ్వర్లు సిఓ, 29, 30, 38, 48 ఎన్. సుబ్రహ్మణ్యం, 26, 27, 28, 40 ఎండి.ఏజాస్, 23, 24, 25, 39 వార్డులు జివెంకటేశ్వర్లు సిఓ దరఖాస్తూలు స్వీకరిస్తారని తెలిపారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు పెద్ద పీట: మంత్రి సీతక్క

శంకర్‌పల్లి: మార్చి 05: (వార్త మిర్రర్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వంలోనే యువతకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర గిరిజన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి మండల, మున్సిపాల్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొనింటి శశికాంత్ ఆధ్వర్యంలో సచివాలయంలో మంత్రి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో యువతను తాగుబోతులుగా తయారుచేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నోటిఫికేషన్లు వేసిన కల్వకుంట్ల కుటుంబమే లీకులు చేస్తూ యువత జీవితాలతో చెలగాటమాడాలని గుర్తు చేశారు.పదేళ్లు పాలించిన సిఎం కెసిఆర్ ఇంకా ఉద్యోగాలు ఇవ్వలేదని, ఏళ్లుగా నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతున్నారని దుయ్యబట్టారు. ఉద్యోగాలు రావాలంటే నిరుద్యోగులే కార్యకర్తలు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా నింపారు. మంత్రిని కలిసిన వారిలో బొమ్మిడి మల్లారెడ్డి, మల్లేష్, శ్రీధర్, సిహెచ్ శ్రీధర్, ప్రశాంత్, షఫీ, సాయి ఉన్నారు.

## నూతన సీఐని సన్మానించిన బీజేపీ నాయకులు

చేవెళ్ల: మార్చి 05: (వార్త మిర్రర్ న్యూస్) ఇటీవల అత్తాపూర్ పోలీస్ స్టేషన్ లో సీఐగా నూతన భాధ్యతలు స్వీకరించిన వెంకట రమణా రెడ్డిని మంగళవారం అత్తాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి సాయి యాదవ్, చేవెళ్ల రిపోర్టర్ గొంగుపల్లి శ్రీపాల్, పవన్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిం చినట్లు వారు ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా వారితో సీఐ మా ట్లాడుతూ.డి. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తమ వద్దకు వచ్చి కలవాలని సూచించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ వారికి అందరూ సహకరించాలని తెలిపినట్లు పేర్కొన్నారు.





# తీరైన బోధన.. స్వయం పరిపాలన

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యా మందిర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, నాయకులుగా, ఉన్నతాధికారులుగా 32మంది విద్యార్థులు తమ పాత్రలను చక్కగా పోషించి మెప్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తి చేపట్టి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పాఠశాల బాధ్యతలు నిర్వర్తించారు. నాయకులుగా, ఉన్నతాధికారులుగా పాత్రలకు తగినట్లుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ గా రొండి చైతన్యశ్రీ, జిల్లా కలెక్టర్ గా బొమ్మగోని ప్రత్యూష, విద్యాశాఖ మంత్రిగా మామిడి క్రితిక్ష, జెడ్పి చైర్పర్సన్ గా బాగం మహాలక్ష్మి, జిల్లా విద్యాధికారిగా ఆవుల వంశీ, జిల్లా ఉపవిద్యాధికారిగా రొండి సబిత, మండల విద్యాధికారిగా రూపని ప్రసన్నలతో పాటు ఉపాధ్యాయులుగా ఆనంది, విన్ని, ఇందు, వర్షిత, విద్యశ్రీ, అలేఖ్య, శివమణి, మణికుమార్, శివసాయి, మల్లికార్జున్, విశ్వసాయి, జ్యోతి, శ్రీనాద్, సుప్రీత్, మత్స్యగిరి, షైబాజ్, రిశాకుమారి, రిషిక, అఖిల్, నర్సింహా స్వామి, ప్రణీత, శివతేజలు వ్యవహరించి సందడి చేశారు. విద్యార్థులు తమలోని నాయకత్వ లక్షణాలు ప్రదర్శించడానికి చక్కని వేదికగా ఉపయోగించుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు. విద్యార్థులు వారి అనుభవాలను పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పంచుకున్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ అభినందించి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవంలో ఏ వృత్తిని అయితే విద్యార్థులు నిర్వహించారో దానిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు వస్తాయని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రారపు లావణ్య, బొడిగె రాణి, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, కోనేటి యాదగిరి, మునుకుంట్ల స్వాతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## బ్రహ్మకుమారీ అధ్వర్యంలో శివ పరమాత్ముని జెండా అవతరణ

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 5. మహాశివరాత్రి సందర్భంగా ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం అధ్వర్యంలో విశ్వ కళ్యాణి భవనములో బ్రహ్మకుమారీ, కుమారులు, కాలనీ వాసుల సమక్షంలో శివ పరమాత్ముని జెండా ఎగురవేశారు. రాజేశ్వరి బెహన్ పరమాత్మ అవతరణ సందేశాన్ని అందించారు. రాబోయే మహిళా దినోత్సవమును పురస్కరించుకుని ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. అనురాధ మహిళలకు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను తెలిపారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు బూస మాధురి, మంచాల పద్మావతి, గ్రామ మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులు, ఇతర మహిళలు పాల్గొన్నారు.



## మృతుడు చందు కుటుంబానికి వ్యాపారవేత్త ఏనుగు మమత కరుణాకర్ రెడ్డి దంపతుల ఆర్థిక సహకారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 05 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం )మండలం సిద్ధాపురం గ్రామానికి చెందిన వ్యాపార వేత్త ఏనుగు మమత కరుణాకర్ రెడ్డి దంపతులు మంగళవారం రోజున ట్రాక్టర్ ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన డ్రైవర్ గట్టు చందు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి 10 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, నాగం సత్తి రెడ్డి, నాగం శేఖర్ రెడ్డి, పొన్నగాని జహంగీర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కార్మిక సంఘం డైరీ ఆవిష్కరణ

మందమర్రి మార్చి 5: వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (హెచ్ 58)నూతన సంవత్సరం-2024 డైరీని మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషారావు,జిల్లా ఎస్ఏఓ శ్రీనివాస్,బెల్లంపల్లి డిఈ రాజన్న, ఏడిఈ శాతం శ్రీనివాస్, చెన్నూర్ ఏడిఈ రవి కుమార్, మంచిర్యాల ఏడిఈ స్వామి, మంచిర్యాల రూరల్ ఏడిఈ రాజశేఖర్, ఎమ్మార్పీ డిఈ రాజన్న,టెక్నికల్ ఏడిఈ తిరుపతిరావు, ఏడిఈ బాలకృష్ణ, ఏఈ అన్నం రమేష్,మందమర్రి ఏఈ మల్లేష్,భీమారం ఏఈ కుమారస్వామి, కొమ్మెర ఏఈ భాస్కర్, హాజీపూర్ ఏఈ మహేందర్ రెడ్డి, జెఏఓ విజయ్ లు హాజరై , డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజనల్ కార్యదర్శి ముసక నరసయ్య, సర్కిల్ కోశాధికారి సుధాకర్, మంచిర్యాల డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, డివిజనల్ కార్యదర్శి వినోద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, కోశాధికారి కృష్ణ, సబ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉస్మాన్ రమేష్, బెల్లంపల్లి డివిజన్ అధ్యక్షుడు జాల తిరుపతి, డివిజనల్ కార్యదర్శి తిరుపతి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ మహేందర్ రెడ్డి, కోశాధికారి కే అనిల్, సబ్ డివిజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి లక్ష్మయ్య,నాయకులు ఆఫీస్ ఖాన్,రవికుమార్ లు పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలి

## సందేశ్ కాళీ ప్రజలకు వెంటనే న్యాయం జరగాలి స్టేట్ గర్ల్స్ కన్వీనర్ దీప్తి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఏబీవీపీ ఎల్. బినగర్ అధ్వర్యంలో టిఎంసి పార్టీ చేసే నీచమైన పనులకు వ్యతిరేకంగా హయత్నగర్ లో విద్యార్థులు టీఎంసీ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఏబీవీపీ స్టేట్ గర్ల్స్ కన్వీనర్ దీప్తి మాట్లాడుతూ,గత కొంతకాలంగా దేశం అంతా చర్చనీయాంశంగా మారిన ఘటన, పశ్చిమబెంగాల్లో చోటుచేసుకుంది 77 సంవత్సరాల స్వాతంత్ర రాజ్యంలో ఇప్పటికీ మహిళల మీద అత్యాచారాలు ఆగడం లేదు. అధికారం ఉంది అన్న బలుపుతో ధైర్యంతో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని సందేశ్ ఖలీ అను గ్రామంలో షేక్ షాజహాన్ అనే టిఎంసి పార్టీకి చెందిన కార్యకర్త గిరిజన తెగ ప్రజలను భయపెదుతు అడ్డు వచ్చిన వారిని కత్తులతో,కట్టలతో దాడి చేసి పార్టీ కార్యలయనికి తీసుకొని వెళ్లి బలవంతంగా అత్యాచారం పాల్పడడం యావత్ సమాజానికి సిగ్గుచేటు అని అన్నారు. యావత్ సమాజం తలదించుకునే పరిస్థితి.ఈ సంఘటనను యావత్ సమాజం ఖండిస్తుంటే సీఎం మాత్రం ఎటువంటి స్పందన ఇవ్వకపోవడం పట్ల తను కూడా ఇందులో ముఖ్య సూత్రధారిగా కనబడుతుంది కాబట్టి టిఎంసి పార్టీ తరపున మమతా బెనర్జీని రాజీనామా చేసి ఆ రాష్ట్రంలో వెంటనే ప్రెసిడెంట్




పాలన తీసుకురావాలని లేనియెడల మమత బెనర్జీ మరియు ఇందులో ఉన్న ప్రతి ఒక్కరూ చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని, స్త్రీలకు అండగా నిలబడడం మనందరి బాధ్యత అని ఇందులో ఉన్న ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించే వరకు ఏబీవీపీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో %ూదీఙూ% ఎల్. బినగర్ విభాగ్ శ్యామ్ కిరణ్ ,రాష్ట్ర కార్య సమితి సభ్యులు మహేష్, ఎల్. బినగర్ జిల్లా కన్వీనర్నక్క సిద్ధార్థ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతికర్ శివ, టెక్నికల్ సెల్ సచిన్, టౌన్ సెక్రటరీ రాకేష్, ఆదిత్య మరియు విద్యార్థులు పాల్గొని టీఎంసీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసారు



## అంతర్జాతీయ స్థాయిలో పట్టణానికి ఖ్యాతిని తీసుకురావాలి

మందమర్రి మార్చి 5: వార్త మిర్రర్ ప్రతినిధి అంతర్జాతీయ, జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పట్టణానికి ఖ్యాతిని తీసుకురావాలని పట్టణంలోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు శ్రీకృష్ణమాచార్యులు,సదా సేవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంగి సంతోష్ లు ఆకాంక్షించారు.పట్టణానికి చెందిన మార్షల్ ఆర్ట్ సాహస వీరుడు తోట రమేష్ రాజా కు హైదరాబాద్ చెందిన ప్రముఖ సంస్థచే ఆస్కార్ అవార్డు లభించగా మంగళవారం దేవాలయ ప్రాంగణంలో రమేష్ రాజా కు కృష్ణమాచార్యులు,సంతోష్ లు అస్కార్ మెడల్,ధృవ పత్రాన్ని అందజేసి, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తూ, మరింత మంది యువతీ యువకులకు ఆత్మ రక్షణ విద్యలో నిపుణులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.



## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుని జన్మదిన వేడుకలు

మందమర్రి మార్చి 5: వార్త మిర్రర్ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాయబారపు కిరణ్ జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కిరణ్ పట్టణంలోని మానసిక విద్యార్థులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి,విద్యార్థుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నాడు. ఈ సందర్భంగా కిరణ్ సన్నిహితులు,మిత్రులు మాట్లాడుతూ,కిరణ్ ఇదే విధంగా జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి,ఉన్నత పదవులు అధిరోహించి,ప్రజల ప్రేమాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో యువ నాయకులు సుజిత్, అన్వేష్, సాత్విక్, సామ్యూల్, జమాల్, సాగర్, లక్ష్మణ్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సురేఖ, ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## వర్క్ షాప్ ను సందర్శించిన ఏఐటీయూసీ నాయకులు

మందమర్రి మార్చి 5: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో మంగళవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసి) ఆధ్వర్యంలోయూనియన్ బ్రాంచ్ కార్యదర్శి,కార్పొరేట్ చర్చల కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా వారు కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, వర్క్ షాప్ కార్మికుల సమస్యలపై యూనియన్ ప్రతినిధి బృందం వర్క్ షాప్ డివైజిఎం నాయక్ తో చర్చించగా, సమస్యల పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిరంతరం కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ములకలపల్లి వెంకటేశ్వర్లు, ఏరియా నాయకులు పెద్దపల్లి బానయ్య, ట్రేడ్ మెన్స్ నాయకుడు టేకుమట్ల తిరుపతి,నాయకులు పారిపెల్లి రాజేశం,మస్క భూమయ్య, కన్నం వేణు కొండ్రు వెంకటేష్, బైరి పోశాలు, రామంచ సారయ్య, కె వెంకట్రావు,బొడ్డుపల్లి సదానందం, ఈ రాజమౌళి, ఆర్ హనుమంతు, కన్నబోయిన రాజయ్య, రాజలింగు, సురేష్,నరేష్ లు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం

మందమర్రి మార్చి 5: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణ మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ వెంకటేశ్వర్లు ను సోమవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి నయిమ్ మాట్లాడుతూ, పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను నూతన మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుపోగా సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఐద కమలాకర్, చింటూ,ఏదుల రాజశేఖర్,రాం శివ,భీమినేని భాస్కర్,ఐద సుధాకర్, ఎండి అక్బర్ బాషా లు పాల్గొన్నారు.




## ధరణి లో భూముల సమస్య దరఖాస్తులపై పరిశీలన ప్రారంభం

మిర్యాలగూడ, మార్చి 5:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలో నిషేధిత స్థలాల క్రమబద్ధికరణ ప్రక్రియ ఆదివారం నుండి ప్రారంభించామని తహసీల్దార్ ఎన్. హరిబాబు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములను ధరణిలో నిషేధిత భూములుగా పేర్కొన్నారు. దీంతో భూములు అమ్మేందుకు గాని కొనుగోలు చేయడం, నిర్మాణాలు చేపట్టెందుకు అవకాశం లేకుండా పోయిందని 2020 జనవరి నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిషేధం ఎత్తి వేయాలని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ మండలంలో సుమారు 1,496 మంది బాధితులు దరఖాస్తు చేసుకున్నారని తహసీల్దార్ తెలిపారు. ఆదివారం నుండి దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని ఆరుగురు సిబ్బంది చేస్తున్నారని తెలిపారు. దరఖాస్తు దారులకు ఫోన్ చేసి పిలిపించి వారి వద్ద ఉన్న ఒరిజినల్స్ పరిశీలన జరుగుతున్నదని ఆయన అన్నారు. భూమి మార్కెట్ విలువను బట్టి మండల డివిజన్, కలెక్టర్ స్థాయిలో నిషేధిత అనే విషయాన్ని ధరణి నుండి తొలగిస్తారని తెలిపారు.




## ఉత్తమ ఫలితాలు సాధించాలి.. SFI

ఆలేరు వార్త మిర్రర్ మార్చి 05: పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. ఈ రోజు ఆలేరు పట్టణ కేంద్రంలో గత నెల లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈరోజు ఏకశిలా పాఠశాలలో అభినందన సభ నిర్వహించడం జరిగినది. ఈ అభినందన సభ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అందరూ కూడా చైతన్యవంతంతో, విద్యార్థి జీవిత ప్రయాణాన్ని కొనసాగించాలని వారు అన్నారు. పదవ తరగతి విద్యార్థుల జీవిత గమనాన్ని నిర్ణయిస్తుందని వారన్నారు. అందుకే విద్యార్థులంతా క్రమశిక్షణతో చదువుకొని పై చదువుల కోసం ముందుకు వెళ్లాలని వారన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ మీలో ఉన్న భయాన్ని పోగొట్టి మీలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసమే ఈ టాలెంట్ టెస్ట్ లు ఉపయోగపడతాయని వారన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులుగా మీరు అగ్రభాగాన నిలబడాలని ఎస్ఎఫ్ఐ మీకు గుర్తు చేస్తూ త్వరలో జరగనున్న వార్షిక పరీక్షలకు సిద్ధం చేయడం కోసమే ఈ టాలెంట్ నిర్వహించిందని వారన్నారు. విద్యార్థులు చిన్నతనంలోనే చెడు అలవాట్లకు బానిస కావద్దని మంచి చెడులను అర్థం చేసుకోవాలని చిన్న చిన్న వాటికి మనస్థాపన చెందవద్దని మంచి ఆలోచనను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు తెలియడం జరిగింది. ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం అనే ఆచరణాత్మక నినాదాలు ముందుకు తీసుకెళ్తూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను తీసి వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని వారన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని లక్ష్యాల వైపు ప్రయాణించి ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ నాయకులు ధూపటి వెంకటేష్, కందుల నాగరాజు, కంతి విక్రమ్, కాముని ప్రణయ్ వైస్ ప్రిన్సిపాల్ నఫీస్ ఉన్నిసా ఏకశిలా ఉపాధ్యాయులు వంశీధర్, మహేష్ విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులుమొదటి బహుమతి: ఘనగాని అక్షయ సంధ్య (ఏకశిల పాఠశాల) రెండవ బహుమతి: గుడ దీక్షిత్ గౌడ్ (ఏకశిల పాఠశాల) మూడవ బహుమతి: నిగ్గుల సాయికుమార్ ( ఏకశిలా పాఠశాల) మూడవ బహుమతి:పూల సృజన (జె ఎం జె పాఠశాల) ఆలేరు ఎస్ఎఫ్ఐ మండల కమిటి కాసుల నరేష్ ఆలేరు మండల కార్యదర్శి.



## జాతీయ పేదరిక నిర్మూలన పై సమీక్ష, పిఎం శ్రీనిధి పథకంపై దృష్టి పెట్టాలి డైరెక్టర్ కరుణాకర్

మిర్యాలగూడ, మార్చి 5:-( వార్త మిర్రర్) పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (మెప్మా)కింద ఈ ఏడాది లక్ష్యాన్ని పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కరుణాకర్ కోరారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని సుందరయ్య మున్సిపల్ పార్కులో మెప్మా రిసోర్స్ పర్సన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మెప్మా పరిధిలో నిర్వహిస్తున్న అన్ని విషయాల మీద సమీక్షించి, అభివృద్ధి సాధించాలని కోరారు. రిసోర్స్ పర్సన్స్ లక్ష్య సాధింపు మిగిలిన పనులు తదితర విషయాలపై సమీక్షించారు. లబ్ధిదారుల బ్యాంకు లింకు, పీఎం స్వా నిధి , స్వా నిధి సే సమృద్ధి, పీఎం విశ్వకర్మ విషయాలపై పూర్తిగా చర్చించారు. అదేవిధంగా శ్రీనిధి విషయంలో మిర్యాలగూడ పట్టణం వెనుకంజలో ఉందని దానిని అభివృద్ధిలోకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా పట్టణ పరిధిలోని నివాస గృహాల యజమానులు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన ఇంటి పన్ను బకాయిలలో వడ్డీ మీద 90 శాతం రాయితీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నదని అది కూడా ప్రజలందరికీ తెలియజేయాలని రిసోర్స్ పర్సన్లను కోరారు. సమావేశంలో మెప్మా డీఎంసీ శివాజీనాయక్, టిఎంసి బక్కయ్య కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఎం.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.



## మహా శివరాత్రి మండల స్థాయి పాఠశాలల సాంస్కృతిక కార్యక్రమాల కరపత్రికల ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 05 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం ) మండల కేంద్రంలో మార్చి 08న మహా శివరాత్రి సందర్భంగా శివభక్తుల జాగరణ నేపథ్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్న మండల స్థాయి పాఠశాలల సాంస్కృతిక కార్యక్రమాల కరపత్రికలను ఆవిష్కరించిన పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎంపీపీ కీ. శే. స్వర్గీయ జన్నాయికోడె అమృతమ్మ శంకరయ్యల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది మాదిరిగా ఆనవాయితీగా నేతాజీ మరియు శివాజీ యువజన మండలులు మరియు పాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా శివరాత్రి మండల స్థాయి పాఠశాలల సాంస్కృతిక కార్యక్రమాలను అఖిల పక్ష నాయకులు యువజన సభ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల సహకారంతో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది అని , ఈ కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, శివ భక్తులను కలాభిమానులను అలరిస్తుందని తెలిపారు. కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండెగాని అయిలయ్య, సరస్వతి విద్యాలయం ప్రధాన ఉపాధ్యాయులు పంజాల నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నేతాజీ యువజన మండలి అధ్యక్షులు ప్రతికంఠం శంతన్ రాజు, శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేశం, శాలివాహన సంఘం అధ్యక్షులు ఎలగందుల సైదులు,నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్, శివాజీ యూత్ ప్రధాన మజ్జిగ నరేష్, నేతాజీ మరియు శివాజీ యువజన మండలుల సభ్యులు, పాల్గొన్నారు.



## అన్యమత ప్రచారాన్ని గోవధను నిషేధించాలి విహెచ్పి ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి

సంస్థాన్ నారాయణపూర్, మార్చ్ 5 ( వార్త మిర్రర్ ):హిందుత్వం లో మహా శివరాత్రికి ఉన్న ప్రాశిస్యతను అపహస్యం చేస్తూ ఇంతర మాత ఉత్సవాలు నిర్వహిస్తున్నారు అని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపుర్ మండలంలోని రాచకొండ ప్రాంతంలో శివరాత్రి పర్వదినాన అన్యమత ప్రచారం విపరీతంగా జరుగుతుంది. రాచకొండ ప్రాంతం ఎన్నో దశాబ్దాల కాలం నుండి ధార్మిక,ఆధ్యాత్మిక చారిత్రక కార్యక్రమాలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం వైష్ణవం,శైవం సమానంగా విరజిల్లుతూ ఇక్కడ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శివాలయము,నరసింహ క్షేత్రం నిత్యం భక్తుల జన సందోహాలతో అలరారుచున్నవి.ప్రభావాన్ని కోల్పోయిన అనేక ఆలయాలు దర్శనం ఇస్తాయి.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆనాటి నుండి నేటి వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ప్రజలు జరుపుకుంటున్నారు. కనుక మహాశివరాత్రి ఉత్సవాలను ఆటంకపరుస్తూ ఇక్కడ అన్యమత ప్రచారం విచ్చలవిడిగా జరుగుతున్నది.ఇతర మాత ఉత్సవాలు.మహా శివరాత్రి రోజున నిర్వహిస్తున్నారు. హిందువులకు పరమ పవిత్రమైన సకల దేవత నిలయమైనది గోమాత ఇట్టి గోమాతను వధించి గోమాంసం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు.ఇంతటి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి రోజున జరిగే ఉపవాస దీక్షలు చేసేవారు ఇతరులు శాఖాహారం భుజిస్తూ మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు.వాటిని ఆటంకం కలిగిస్తున్న అన్యమత ప్రచారాన్ని గోవధను నిషేధించాలి,భక్తులకు సకల సౌకర్యాలను కల్పించి ఈ హిందువుల పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడాలని వేడుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో వీహెచ్పీ యాదాద్రి జిల్లా సహ సంయోజక్ గరిశే శేఖర్, ఉప్మాగుల గిరిబాబు,నర్సింగ్ రమేష్,సూరేపల్లి శివాజీ, గోల్లురి సాయి,పట్నం బాలకృష్ణ పాల్గొన్నారు.

# గిరిజనులకు నష్టం చేకూర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం నాయకులు



మందమర్రి మార్చి 5: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలో ఏజెన్సీ చట్టం అమల్లో ఉన్నప్పటికీ ఆ చట్టాలు గిరిజనులకు ఉపయోగపడటం లేదని ఇటీవల కొంతమంది దుండగులు ఏజెన్సీ ప్రాంతం పరిధిలో గిరిజనులు నిర్మించుకున్న నిర్మాణాలను కొంతమంది దుండగులు అర్ధరాత్రి కూల్చివేయడంతో పాటు ఒక గుడిసెను సైతం దగ్ధం చేశారని,ఆదివాసీ గిరిజనులకు నష్టం చేకూర్చిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్, గౌరవ అధ్యక్షుడు లౌడం రాజ్ కుమార్ లు డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,పట్టణంలోని ఏజెన్సీ ప్రాంతం పరిధిలోని సర్వే నెంబర్ 407/5లో నాయక్ పోడ్ కులస్తుడైన బైర్నేని వరప్రసాద్ కు చెందిన భూమిలో ఆయన, ఆయన కుటుంబ సభ్యులు ఇండ్ల నిర్మాణానికై నిర్మించుకున్న 11 షెడ్లను కొంతమంది దుండగులు అర్ధరాత్రి కూల్చివేయడంతో పాటు ఒక గుడిసెను సైతం దగ్ధం చేశారని, ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మూడు రోజులు గడిచినప్పటికీ నేటికీ పోలీసులు ఏ చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలో 1/70 ఏజెన్సీ చట్టం అమల్లో ఉన్న ఆదివాసీలకు,వారి ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ చట్టాలను ఇక్కడి రియాల్టర్లు తూట్లు పొడుస్తూ, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఇక్కడ అధికారులు మౌనం వహించడం సరికాదన్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి ఎవరైతే గిరిజనుల ఆస్తికి నష్టం చేశారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో గిరిజనుల హక్కుల పరిరక్షణకై ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృత కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బైర్నేని లక్ష్మణ్, నాయకులు పాలమాకుల భీంసేన్,బైర్నేని రఘు, గుండం రాజేష్, పల్లె పృథ్వీ, బైర్నేని కృష్ణ, చింటూ, గుండు అంజి, పల్లె మహేందర్, మల్లేష్ లు పాల్గొన్నారు.



## గృహజ్యోతి దరఖాస్తుదారులు జీరో బిల్లు రాక ఆందోళనతో ఆఫీసులకు పరుగు

మిర్యాలగూడ, మార్చి 5:-( వార్త మిర్రర్) అన్ని అర్హతలుండి గృహజ్యోతి పథకం రాని వినియోగదారులు ప్రజాపాలన దరఖాస్తులో పొందుపరిచిన రేషన్ కార్డు వివరాలు ఆధార్ కార్డు వివరాలు అన్ని మండలాల వారు మండల పరిషత్ ఆఫీస్లలో, పట్టణం వారు మున్సిపాలిటీలో సరి చేసుకునేందుకు వినియోగదారులు మంగళవారం బారులు తీరారు. మిర్యాలగూడ మండలంలో పోర్టల్ లాగిన్ కాకపోవడంతో లిఖిత పూర్వకంగా నమోదు చేస్తున్నారు. లాగిన్ అయిన తరువాత మిర్యాలగూడ ఈఆర్ఓ డివిజన్ ఆఫీసులో ఇంటి కరెంట్ బిల్లు మండల పరిషత్ ఆఫీసు, మునిసిపాలిటీ నుండి పొందిన కంప్యూటర్ రసీదు కరెంట్ ఆఫీసులో చూయించి గృహజ్యోతి పథకం కింద నమోదు చేయించుకోగలరన్నారు. జీరో యూనిట్ బిల్లు రానివారు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా మండల పరిషత్ ఆఫీసులో పోర్టల్ లాగిన్ అవుతుందన్నారు. ఇంటి సర్వీస్ నెంబరు రేషన్ కార్డు నెంబరు ఆధార్ కార్డు నెంబరు, మొబైల్ నెంబరు మరొకసారి నమోదు చేయించుకుంటే ప్రతి వినియోగదారుడుకి జీరో బిల్ వస్తదన్నారు. అర్హులైన వినియోగదారులు అందరూ విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరుతూ విద్యుత్ అధికారులు తెలిపారు.



## సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు

మందమర్రి మార్చి 5: వార్త మిర్రర్ ప్రతినిధి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని సిఈఆర్ క్లబ్బులో సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏరియా సేవా అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై,ముందుగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ,అనంతరం పోటీలను ప్రారంభించారు.ఈసందర్భంగా మహిళలకు త్రోబాల్, బాంబ్ ఇన్ బ్లాస్ట్,మ్యూజికల్ బాల్, ఉపన్యాస పోటీలు నిర్వహించగా,పోటీలలో ఏరియాలోని సుమారు 200 మంది మహిళలు,సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సేవా అధ్యక్షురాలు సవిత మనోహర్ మాట్లాడుతూ, ఈపోటీలో గెలుపొందిన మహిళలకు అంతర్జాతీయ మార్చి 8న మహిళా దినోత్సవం వేడుకలో బహుమతి ప్రధానోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కమ్యూనికేషన్ సెల్,సేవా సమితి కోఆర్డినేటింగ్ అధికారి,డివైపిఎం ఎండి అసిఫ్, గనుల, విభాగాల మహిళా ఉద్యోగులు, సేవా సభ్యులు, ఫ్యాకల్టీ సిబ్బంది, మహిళలు,సేవా సమితి, కమ్యూనికేషన్ సెల్, గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## వడపర్తి కత్వలోకి కాలేశ్వరం నీళ్లు వచ్చే విధంగా చూడాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య కు వినతి

### వినతి పత్రం అందజేసిన ర్యాకల శ్రీనివాస్ -బోయని పాండు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి. బొమ్మలరామారం మండలం లోని చౌదరిపల్లి గ్రామ సమీపంలో గల చెరువు కాలేశ్వరం నీటితో అలుగు పోస్తుందని ఆ అలుగు నీటిని వడపర్తి కత్వలోకిఉం వచ్చే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతూ మన్నెవారుపంపు, తాజ్ పుర్ గ్రామ రైతులు మంగళవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య ని యాదగిరిగుట్ట లోని ఆయన నివాసంలో భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, మన్నెవారిపంపు మాజీ సర్పంచ్ బోయిని పాండు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చౌదరిపల్లి చెరువు అలుగు నుంచి బయటికి వస్తున్న నీరు వృధా కాకుండా కాలువ ద్వారా వడపర్తి కత్వలో పడేవిధంగా చూస్తే వడపర్తి, మన్నెవారిపంపు, మేడిపల్లి,తాజ్పూర్ గ్రామాల సమీపంలోని రైతుల పొలాలకు నీరందుతుందన్నారు. వడపర్తి, మన్నెవారిపంపు తాజ్ పుర్ గ్రామాల పరిధిలోని రైతుల పొలాలు ఇప్పటికే నీరు అందకపోవడంతో పంట పొలాలు ఎండిపోయాయని కత్వలోకి నీరు వచ్చే విధంగా చేస్తే భూగర్భ జలాలు పెరిగి బోరు బావులలో నీటి శాతం పెరుగుతుందని దీంతో పంట పొలాలు ఎండిపోకుండా ఉంటాయనీ, వ్యవసాయంపై



## కొండమల్లేపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతా ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతాం దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

కొండ మల్లేపల్లి మార్చి 05 వార్త మిర్రర్ :కొండమల్లేపల్లి మండల పరిధిలోని మంగళవారం రోజున నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పలు తండాలు, గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.అందులో భాగంగా కొలుముంతల్ పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని మంత్ర్య తండాలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు,చెన్నారం తండాలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం,గణ్యా నాయక్ తండాలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం,మేగ్య తండాలో బిటి రోడ్డు నిర్మాణం పనులు,కేశ్య తండాలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు,కొండమల్లేపల్లి పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు అదనపు గదులు భవన నిర్మాణం,ప్రాథమిక మండల పరిషత్ పాఠశాలలో మూడు అదనపు గధుల భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసారు. అంతేకాకుండా నల్లగొండ రోడ్డులో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం వర్ధమాని గూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులు,చింతకుంట్ల గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు,కొర్ర తండాలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, జెడ్పిటీసి సభ్యులు పసునూరి సరస్వతి రఘుమా రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,కో-ఆప్షన్ సభ్యులు ఎమ్.ఏ సిరాజ్ ఖాన్,ఎంపిటిసిలు రామావత్ రాణి రాజు నాయక్, రామావత్ జగన్నాయక్,చెనగోని శివ గౌడ్ మాజీ సర్పంచ్లు అందుగుల ముత్యాలు,రామావత్ రవి నాయక్,శంకర్, జగదీశ్, పందిరి రుద్రమ్మ శ్రీనివాస్,లచ్చిరామ్ నాయక్,మాజీ ఉప సర్పంచ్లు గంధం సురేష్,మంగ్యా నాయక్, యేకుల సురేష్, ఎంపిడివో రాం రెడ్డి,ఎమ్ఆర్ఓ దివ్యా రెడ్డి,విద్యుత్ ఏఈ దేవోజీ నాయక్, ఏఈలు మాల్యాద్రి,నగేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఖైజర్ ఖాన్,సీ నియర్ నాయకులు నాయిని ప్రభాకర్ రెడ్డి,పెద్దిశెట్టి సుధాకర్, నీలం శ్రీనివాస్ యాదవ్, రామావత్ లాలు నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు,బాల్ సింగ్,రవి, కోట్ల జగదీశ్,సుఖ్య నాయక్,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు రామావత్ రమేష్ నాయక్, ఫణి రాజు శ్రీనివాస్, అందుగుల సరిత మోహన్ నాయక్, రామావత్ తుకారాం నాయక్, రతన్ లాల్,శ ంకర్,డైరెక్టర్ లస్కర్ నాయక్,భాస్కర్,చుండూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు...



## దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ డైరెక్టర్ కు సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 5రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన ఉరుమడ్ల వాసు (పోషాలు )శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం కమిటీ డైరెక్టర్ గా నియమించబడిన సందర్భంగా అల్లిపూర్ పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శి అనుమల్ల మల్లేశం, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, మిట్టపల్లి దామోదర్, బందారి ముత్తయ్య స్థానిక శివాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హనుమాన్ భజన మండలి సభ్యులు, శివదీక్ష స్వాములు పాల్గొనడం జరిగింది.



## దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం బిజెపి సీనియర్ నాయకుడు వాసుదేవ్ కన్నా

శంకర్పల్లి: మార్చ్ 05: (వార్త మిర్రర్ న్యూస్): దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బిజెపి సీనియర్ నాయకుడు వాసుదేవ్ కన్నా అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మోకిల బిజెపి నాయకులు వాసుదేవ్ కన్నాను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వాసుదేవ్ కన్నా మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై బిజెపి బలపరిచిన అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించి అభివృద్ధిని చేసే అవకాశం కల్పించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని వాసుదేవ్ కన్నా కోరారు.

# కంబాలపల్లి లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ముత్యాల లచ్చమ్మ వెంకటేశ్వర్ల జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం**

**మారుమూల ప్రాంతాలలో వైద్యం అందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ**

**ముత్యాల సర్వయ్య రాములమ్మ**

**సన్మానించిన గుత్తా సుఖేందర్ రెడ్డి,రవీంద్ర కుమార్**



చందంపేట మార్చి 05 వార్త మిర్రర్ గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్యం అందిస్తున్న లయన్స్ క్లబ్ సేవలు వెలకట్టలేనివని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి అన్నారు. కంబాలపల్లి గ్రామానికి చెందిన ముత్యాల సర్వయ్య కుమారుడు మాతృమూర్తి లచ్చమ్మ ,వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం యశోద హాస్పిటల్ సౌజన్యతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రారంభించి మాట్లాడుతూ చిట్టచివరి గ్రామమైన కంబాలపల్లి లో పేదల కోసం ఉచితంగా వైద్యం నిర్వహించిన దాతలను అభినందిస్తున్నట్లు తెలిపారు. పేదల కు వైద్య సేవలు అందించి వారి మనలను పొందాలని తెలిపారు. హైదరాబాదుకు చెందిన యశోద ఆసుపత్రి వైద్యులచే మారుమూల ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామవత్ రవీంద్ర కుమార్,ముత్యాల సర్వయ్య ఎంపీటీసీ ముత్యాల చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ ముత్యాల రాములమ్మ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ముత్యాల రవికుమార్ మాజీ ఉపసర్పంచ్ కడారి మంగమ్మ మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య , ముత్యాల పరమేష్ ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు వనం బిక్షమయ్య , ప్రధాన కార్యదర్శి గుద్దేటి జంగయ్య, జోనల్ చైర్మన్ చేరుపల్లి జయలక్ష్మి, కో చైర్మన్ వస్కుల సత్యనారాయణ, వనం శ్రీను, నీల బుచ్చయ్య, టీవీ యాన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రమాదకరంగా బైకు నడిపిన వ్యక్తిపై కేసు నమోదు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 5రాయికల్ ఎస్సై అజయ్ తెలిపిన వివరాల ప్రకారం రాయికల్ పట్టణానికి చెందిన ఎల్మ గణేష్(20) అనే వ్యక్తి తన బైక్ ను అతి వేగంగా మరియు అజాగ్రత్తగా నడుపుతూ పట్టణం లోని గాంధీ విగ్రహం నుండి భారతమాత విగ్రహం వైపు వెళ్తూ ఇతర ప్రయాణికుల ప్రాణాలకు అపాయం కలిగించేలా నడపగా ఆ వ్యక్తి పై కేసు నమోదు చేసి, బైక్ జప్తు చేయనైనదని తెలిపారు.

## విస్డం స్కూల్ రాయికల్ అధినేతకు గౌరవ డాక్టరేట్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 5 ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ వారు రాయికల్ పట్టణానికి చెందిన విస్డం హై స్కూల్ అధినేత ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. "ఆర్గనైజేషనల్ లీడర్షిప్" విభాగంలో ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. 2002 నుండి 2007 వరకు జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా ఉచిత గిరిజన గురుకుల పాఠశాలల నిర్వహణ 2010 నుండి కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్, 2012 నుండి విస్డం హై స్కూల్ ద్వారా ఎంతోమంది అర్హులైన నిరుపేద విద్యార్థులకు విద్యారంగంలో సర్వాంగీన వికాసంతో కూడిన విద్య అందించినందుకు, 2013 నుండి ప్రింట్ మీడియా (మీడియా టుడే జాతీయ దినపత్రికకు ప్రధాన సంపాదకులుగా)మరియు ఎలక్ట్రానిక్ మీడియా లో(ఎన్24 న్యూస్ ఛానల్ స్టేట్ కోఆర్డినేటర్ గా) 2018 నుండి అఖిలభారత జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మీడియా రంగంలో అందించిన సేవలు,2019 నుండి ఇంపాక్ట్ ద్వారా ఎంతోమంది యువతకు మోటివేషనల్ స్పీకర్ గా 2018 నుండి ( ట్రస్మ) తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం సంయుక్త కార్యదర్శిగా ఆరు సంవత్సరాలు ఇలా వివిధ సంస్థలలో విభిన్న రంగాలలో చేసిన సేవలకు గుర్తింపుగా నాయకత్వ పటిమకు చిహ్నంగా ఈ గౌరవ డాక్టరేటు ను ప్రధానం చేశారు.



## రాచకొండ ఉర్సు ఉత్సవాలలో త్రాగునీటి కోసం బోర్ వేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 5 ( వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలరాచకొండ అజరత్ గాలిఫ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే అటువంటి భక్తులు ప్రజలు ఎలాంటి నీటి ఇబ్బంది లేకుండా ఉండాలని బోర్ వేయించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఉర్సు నిర్వాహకులు, ప్రజలు. ఈ కార్యక్రమంలో నారాయణపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎండీ నయీమ్ షరీఫ్, ఎండి ఇసా ఖాన్, దర్గా మూతవల్లి నవాబ్, తు%శీ%బాయి తండా మాజీ సర్పంచ్ జగన్, రాములు నాయక్,సలేమాన్ తదితరులు పాల్గొన్నారు




## సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో ఓయూ లో జాతీయ సదస్సు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 5... మహ్ లకా బాయి చందా ( ఎంఎల్ బీసీ ) సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో మహిళా ప్రపంచాన్ని మార్చడం.. అభ్యాసాలు మరియు సాధ్యాసాధ్యాలపై మంగళవారం జాతీయ సదస్సును నిర్వహించింది. 70 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.వారి పని మరియు ఆలోచనలను పంచు కున్నారు. మానవ ఆరోగ్యం, లింగ సమానత్వం, పిల్లల సంరక్షణ సెలవు మరియు పర్యావరణంపై మహిళల ప్రభావం వంటి అంశాలపై ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, హైదరాబాద్ లోని హెన్రీ ఇనిస్టిట్యూట్ నుంచి ప్రధాన వక్త ప్రొఫెసర్ రేఖా పాండే హాజరయ్యారు. (ఎంఎల్ బీసీ) సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ డాక్టర్ సయ్యదా అజీమ్ ఉన్నీసాకు అంబేద్కర్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. మంగు, జ్యోతిబా ఫూలే సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చల్లమల వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు.వైస్ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. రవీందర్ ముఖ్య అతిథిగా, వీసీ నుంచి ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యా నాయక్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. మూడు ఉత్తమ పేపర్ ప్రజెంటేషన్లకు ప్రొ.రెడ్యా నాయక్ సర్టిఫికెట్లతో పాటు బహుమతులు అందజేశారు.



## తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ప్రేరణ పోస్టర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్,వార్త మిర్రర్ మార్చి 5 ... తెలంగాణ కామర్స్ అసోసియేషన్ (టిసిఎ) రాష్ట్ర స్థాయి ఇంటర్–కాలేజ్ కామర్స్ ఫెస్ట్ అయిన ప్రేరణ పేరుతో రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించించారు. పోస్టర్ ను తెలంగాణ ఉన్నత విద్య మండలి చైర్మన్ సీనియర్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, ప్రొఫెసర్ సిహెచ్. గోపాల్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ, నల్గొండ వైస్ ఛాన్సలర్, టీసీఏ ప్రెసిడెంట్ సీనియర్ ప్రొఫెసర్ డి.చెన్నప్ప, టీసీఏ జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్, టీసీఏ సెంట్రల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్, డాక్టర్ ఎం. రమేష్ రావు పాల్గొన్నారు.

## చింతపల్లి నూతన తహసీల్దారుగా విజయ్ కుమార్



చింతపల్లి, వార్త మిర్రర్ మార్చి5చింతపల్లి మండల నూతన తహసీల్దారుగా పి.విజయ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయ సిబ్బంది శాలువాలు వేసి సాధరంగా ఆహ్వానించి అభినందించారు. విజిలెన్స్ ఎండ్ ఎన్ఫోర్స్మెంట్ హైదరాబాద్ యూనిట్ లోపనిచేశారు. గతంలో ఇక్కడ పనిచేసినటువంటి తహసిల్దార్ శంషుద్దీన్ సీఎం క్యాంపు కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ చింతపల్లి మండల వాసులకు మెరుగైన సేవలు అందిస్తానని, ప్రతి ఒక్కరూ భూ సమస్యలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆయన పేర్కొన్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా ఓబిసి సమ్మేళనలకు బీజేపీ పిలుపు

**రాష్ట్ర ఓబిసి కార్యదర్శి భువనగిరి ఇన్చార్జి జక్కలి రాజు యాదవ్**

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 5( వార్త మిర్రర్ ):

జాతీయ బీజేపీ ఓబిసి మోర్చ పిలుపు మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో "ఓబీసీ సామాజిక సమ్మేళనాల" నిర్వహించాలి అనే నిర్ణయం తీసుకోవడం జరిగినది. రాష్ట్ర పదాధికారులు, పార్లమెంట్ ఇన్చార్జిల తయారీ సమావేశం తయారీ సమావేశంలో ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్లో కనీసం 20 ఓబిసి సామాజిక సమ్మేళనాలు నిర్వహించాలి.అసెంబ్లీ సెగ్మెంట్లో కనీసం 3సమ్మేళనాలు నిర్వహణ జరపాలి తెలిపారు.ఓబిసి మోర్చల రాష్ట్ర,జిల్లా, మండల పదాదికారులు మార్చి 15వ తారీకు లోపు సమావేశాలన్నీ పూర్తిచేయాలి కార్యకర్తలు,జాతీయవాదులు పాల్గొని సమ్మేళనాలు విజయవంతం చేయాలని జక్కలి రాజు పిలుపునివ్వడం జరిగినది.

## రాజ్యాంగాన్ని మార్చాలని చెప్పిన కేసీఆర్ తో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పొత్తు సిగ్గుచేటు... ఓయూ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ



సికింద్రాబాద్,వార్త మిర్రర్ మార్చి 5 ... రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడిన మాజీ సీఎం కేసీఆర్ తో బీఎస్పీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పొత్తు సిగ్గుచేటని ఓయూ రీసర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఓయూ లో మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పొత్తులు ఎత్తులు అనేది రాజకీయాలలో సర్వసాధారణమే కావచ్చు, కానీ మిమ్మల్ని ఓ పార్టీ అధ్యక్షుడిగా కంటే ఎక్కువగా ఈ రాష్ట్ర ప్రజలు విద్యార్థులు ప్రజా సంఘాల వాళ్ళు ఒక విశ్వసనీయ వ్యక్తిగా మిమ్మల్ని చూశారని పేర్కొన్నారు. కానీ ఏదైతే ప్రజలలో మొదటినుండి ఉన్న అనుమానాలు ఉన్నాయో బిఆర్ఎస్ వదిలిన బాణం అని దళితుల ఓట్లు చీల్చడానికి కేసీఆర్ కుట్రపూరిత ప్రణాళికలో భాగంగా తమరి యొక్క రాజకీయ ప్రవేశం జరిగిందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్టుగానే బిఎస్పి రాష్ట్రంలో బీజేపీ అనుబంధ పార్టీ బి ఆర్ ఎస్ కి మీ పార్టీ మద్దతు ఇచ్చిందని ఇంతకాలం మేధావులు విద్యార్థి నిరుద్యోగులు అనుకున్నది నిజం అయిందన్నారు. స్వరాష్ట్ర తెలంగాణ దశాబ్దకాల పరిపాలనలో తెలంగాణ ప్రజల్ని విద్యార్థులని నిరుద్యోగుల్ని ప్రత్యేకంగా దళితులని కుట్రపూరితంగా అణచివేసిన వ్యక్తి కెసిఆర్, ఆయా వర్గాలు మీ మీద పెట్టుకున్న విశ్వాసాన్ని నమ్మకాన్ని వమ్ము చేస్తూ మీ వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం, ఎదుగుదల కోసం ఇన్నాళ్ళూ మీరు ఆడిన రాజకీయ నాటకానికి, బాగానే తెర దించారు. కానీ ఈ మూడు నెలల్లో బిఆర్ఎస్ లో కానీ, కేసీఆర్ లో ఏ మార్పు చూశారో ,మీ పొత్తు వల్ల తెలంగాణ సమాజానికి ప్రయోజనమా? మీ వ్యక్తిగత ప్రయోజనమా ? కచ్చితంగా తెలంగాణ సమాజానికి సమాధానం చేపాల్సిందే అన్నారు.ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా పొత్తు పెట్టుకునే హక్కు మీకు ఉండవచ్చు కానీ, ఇన్నాళ్లు విద్యార్థి, నిరుద్యోగులు, దళితులు, బడుగు బలహీన వర్గాల పేరు చెప్పి రాజకీయం చేసిన మీరు ,ఆ సమాజానికి సమాధానం చెప్పిన తర్వాత పొత్తులు ఎత్తులు,జిత్తులతో ఎంపీ అవుతారా, కేంద్రమంత్రి అవుతావా అది మీ వ్యక్తిగతం కానీ ఇన్నాళ్లు కేసీఆర్ తోటి పోరాడింది మీ యొక్క వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆడిన నాటకంగా తేటతెల్లమైందన్నారు.

## గొల్ల కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్యకు వినతి

**కురుమ యువ చైతన్య జిల్లా కార్యదర్శి ర్యాకల శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గొల్ల కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి గొల్ల కురుమలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ యువ చైతన్య కార్యదర్శి ర్యాకల శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వం యాదవ కురుమ సోదరుల కోసం గొర్రెల పంపిణీ పథకం వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బిర్ల అయిలయ్యకు తెలిపారు. కురుమ యువ చైతన్య జిల్లా కార్యదర్శి ర్యాకల శ్రీనివాస్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సానుకూలంగా స్పందిస్తూ గొల్ల కురుమ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని గొర్రెల పంపిణీ పథకాన్ని యధావిదంగా కొనసాగిచ్చే విధంగా కృషి చేస్తానని ర్యాకల శ్రీనివాస్ తో తెలిపారు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య. గొల్ల కురుమ అభివృద్ధికి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ను శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ర్యాకల శ్రీనివాస్




## యునైటెడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్యాడ్స్, స్టేషనరీ పంపిణీ

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 5 ఇబ్రహీంపట్నం లో గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో 10 వ తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్,ఇతర స్టేషనరీ అందించిన యునైటెడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు ఫౌండేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని, చదువులో రాణించే నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లావణ్య, ఇతర ఉపాధ్యాయులు ఫౌండేషన్ సభ్యులు సత్తు సింహాద్రి రెడ్డి,కలకొండ సాయి రామ్, జక్క కిరణ్ శంకర్ రెడ్డి, జక్క కుమార స్వామి రెడ్డి, వనం రాజేందర్ రెడ్డి, జోగు కృష్ణ, చంద్రకాంత్ రెడ్డి, వంగల శ్రీవాత్సవ్, ఏదుళ్ల వినోద్ రెడ్డి ,లట్టుపల్లి సుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

# రాచకొండ రైతులపై అటవీ అధికారుల వేధింపులు మానుకోవాలి

**రాచకొండ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అటవీ అధికారులు**

**అటవీ అధికారుల తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు**

**గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకం వల్లే రాచకొండ భూ సమస్యలు**

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి ఐలయ్య యాదవ్.



సంస్థాన్ నారాయణపూర్, మార్చి 5 ( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలరాచకొండ రైతులపై అటవీ అధికారుల వేధింపులు మానుకోవాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్. అన్నారుసంస్థాన్ నారాయణపుర్ మండలం రాచకొండ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు వేసుకోవడానికి ప్రయత్నిస్తున్న రైతులను అటవీ భూములని అటవీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో బాధితులతో కలిసి....ఎండిపోయిన వరి పంటలను. మంగళవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్ రాచకొండలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాత ముత్తాతల నుండి సాగు చేసుకుంటున్నా భూములలో..ఎండిపోతున్న వరి పంటను కాపాడుకోవడం కోసం బోర్లు వేద్దామనుకుంటున్న రైతులను అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. అటవీ అధికారుల వల్ల సాగు చేసి పెట్టుబడి పెట్టి చేతికొస్తున్న సమయంలో వరి పంటలను కాపాడలేక రైతులను నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో గత కాంగ్రెస్ టిడిపి ప్రభుత్వాలు రైతులకు భూములు ఇస్తే .. భూమి రికార్డుల ప్రక్షాళన పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తో పాత పట్టా పాస్ బుక్కులను నిలిపి వేసింది అన్నారు . అప్పటి ప్రభుత్వ నిర్వాకం తో రాచకొండ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని.గత ప్రభుత్వ మంత్రులు ఇక్కడికి వచ్చిన సందర్భంగా అటవీ భూములపై హక్కులు కల్పిస్తామన్న హామీని విస్మరించి రైతులకు భూములపై ఉన్న హక్కులను తీసేసిందన్నారు. గత సంవత్సరంలో సుమారు 1800 మంది దరఖాస్తు చేసుకోగా 68 మందికి పొడు పట్టాలు ఇచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు కొత్తగా వచ్చిన ప్రభుత్వ రెండు నెలలే అయినందున తక్కువ సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎమ్మెల్యే చొరవతో భూములపై హక్కులు కల్పిస్తారనే విశ్వాసం ఈ ప్రాంత రైతులకు ప్రజలకు ఉందన్నారు. కానీ అధికారుల చర్యల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని. అటవీ అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పలకు కూడదని రైతులు పంటలను సాగు చేసుకు నేందుకు ఆటంకాలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని. రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి ప్రభుత్వాన్ని కోరారు.. రాచకొండ భూ సమస్యలు పరిష్కారం కొరకు రైతుల పక్షాన నిలబడతామన్నారు.. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్, నెట్టు శ్రీకాంత్,మండల పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల విజయకుమార్,కొలను వేణు గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ నల్లబోతు భారతమ్మ, నాయకులు గోపరాజు బిక్షం, వలిగొండ మాధవ్,వావిళ్ళ సత్తయ్య,నల్లవోతు నరసింహ, రఘు,లాలు, రాములు, నల్లవోతు యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండలో ఇటుక బట్టీల ఇష్టారాజ్యం

**ఎటువంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా ఇటుకల తయారీ**

**చెరువుల కుంట నుండి యదేచ్ఛగా మట్టి తరలింపు**

**చోద్యం చూస్తున్న ప్రభుత్వ ఉన్నతాధికారులు, మండల రెవెన్యూ అధికారులు**





దేవరకొండ మార్చి 05 వార్త మిర్రర్ :ప్రజారోగ్య పరిరక్షణకు చట్టాలు ఎన్ని పకడ్బందీగా ఉన్నా అక్రమార్కులు వాటినేమి లెక్క చేయడం లేదు. అక్రమార్కులను కట్టడి చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దేవరకొండ నియోజకవర్గం లో ఇటుక బట్టీల వ్యాపారం "మూడు ఇటుకలు ఆరు బట్టీలు" చందానా సాగుతోంది. ఎలాంటి అనుమతుల్లేకుండానే ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. ప్రధాన రోడ్లకు పక్కనే బట్టీలు ఏర్పాటు చేయడంతో, వాటి నుంచి పొగ వల్ల వాహనదారులు, సమీప గ్రామాల ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. పక్కనే ఉన్న పంటలు కూడా దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటుక బట్టీలు నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడపడితే అక్కడ కొనసాగిస్తున్నారు. కొద్దిపాటి భూమి దొరికితే చాలు ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుకల తయారీ మొదలుపెడుతున్నారు. అక్రమంగా బట్టీలు కొనసాగుతున్నా.. రెవెన్యూ, మైనింగ్, విద్యుత్తు, గ్రామ పంచాయతీ అధికారులు మామూళ్ల మత్తులో అటువైపు కన్నెత్తి చూడటం లేదు..దేవరకొండ నియోజకవర్గం ప్రతి మండలంలో ఐదారు బట్టీలు కొనసాగుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో అంతకు రెట్టింపు స్థాయిలో బట్టీలు ఉన్నాయి. అనుమతులు తీసుకోకపోవడంతో వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. కొండ మల్లేపల్లి,దేవరకొండ,డిండి, ఉమ్మడి చందంపేట మండలాల్లో ఇటుకల వ్యాపారం జోరుగా జరుగుతోంది. దేవరకొండ మండలంలో ఇటుక బట్టీల ఆయా గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా వారు ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నారు. దేవరకొండ మండలంలో కొండ భీమనపల్లి, అచ్చమ్మ కుంట తండా,శేరిపల్లి, బండమీదితండా గొల్లగూడెం ఆయా గ్రామాల్లో ఇసుక పట్టీల నిర్వాహకుల ఇష్టరాజ్యం నడుస్తుంది.. వారిపై చర్యలు తీసుకున్న అధికారులు కరువయ్యారు.దేవరకొండ నియోజకవర్గం లో, పట్టణ ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా బట్టీలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు వినియోగిస్తే నాలా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపారులు పన్నుల చెల్లింపును అధికారులు పట్టించుకోవడం లేదు. ఇటుక బట్టీలు నిర్వహించే నిర్వాహకులు కాలుష్య నియంత్రణ, భూగర్భ జల వనరులు, పంచాయతీలు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఆ నిబంధనలను ధిక్కరిస్తూ కొందరు ఇటుక బట్టీల యజమానులు ఎలాంటి అనుమనుతులు లేకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమల్లో ఉన్న వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ చెరువులు, వాగులు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నారు. ఆ మట్టిని సేకరించడం ద్వారా ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఎలాంటి రాయాల్టీ చెల్లించడం లేదు. నిబంధనల ప్రకారం ఒక క్యూబిక్ మీటర్ మట్టిని తవ్వితే రాయాల్టీ కింద రూ. 42 చెల్లించాల్సి ఉంటుంది. లక్ష ఇటుకలు తయారు చేస్తే రూ. 6వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది. దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీయేడాది కొన్ని లక్షలకు పైగా క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వుతున్నారన్న అంచనాలున్నాయి. దీంతో పాటు అటవీ ప్రాంతం నుంచి కట్టెలను సేకరించి ఇటుకలను కాల్చడానికి వినియోగిస్తున్నారు.ఉన్నత అధికారుల అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు ఇటుక బట్టీల ఏర్పాటుకు రెవెన్యూ, గనులు, విద్యుత్తు, కార్మిక శాఖల నుంచి అనుమతి తీసుకోవాలి. గ్రామ పంచాయతీల నుంచి ఎన్ఓసీలు తీసుకోవాలి. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకుని బట్టీలు నిర్వహించాలి. కానీ ఎక్కడ నిబంధనలను పాటించడం లేదు. వ్యవసాయ భూముల్లో బట్టీలను నెలకొల్పి ఉచిత విద్యుత్తును వినియోగిస్తున్నారు. బాల కార్మికులతో పనులు చేయిస్తున్నారు. తహసీల్దార్ నుంచి అనుమతి తీసుకుని నాలా వచ్చిన తర్వాత బట్టీలు కొనసాగాలి. ఎలాంటి అనుమతులు తీసుకోకపోవడం వల్ల ప్రభుత్వానికి సగటున ఏటా కొన్ని కోట్లల్లో ఆదాయం నష్టం జరుగుతుంది. నియోజకవర్గంలో ఇంత జరుగుతున్న గ్రామస్థాయి పంచాయతీ కార్యదర్శి నుండి జిల్లా స్థాయి ఉన్నతాధికారుల వరకు ఎటువంటి చర్యలు కానీ తీసుకోవడం లేదు. ఇటుక బట్టీల వ్యాపారులు ఇచ్చే ముడుపుల కోసం ఎదురుచూస్తున్నారు తప్ప నిబంధనలకు వ్యతిరేకంగా తయారు చేస్తున్న ఇరుకబట్టి నిర్వాహకులపై చర్యలు మాత్రం తీసుకోవడంలో అధికారులు వెనుకబడ్డారు..తయారు చేసే కార్మికులకు దక్కని భరోసా:ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులకు ఎలాంటి భరోసా లేకుండా పోయింది. ఒరిస్సా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి తక్కువ డబ్బులకు తీసుకువచ్చి పనిచేయించుకుంటున్నారు. ముందుగా కొంత డబ్బు వారికి అడ్వాన్సుగా ఎరవేసి తక్కువ రూపాయలకు దేవరకొండ,కొండమల్లేపల్లి, డిండి,ఉమ్మడి చందంపేట,నాంపల్లిమండలాలకు తీసుకువచ్చి పని కల్పిస్తున్నారు. ప్రభత్వ నిబంధనల ప్రకారం పనిచేసే ప్రతి కార్మికుడికి, కార్మికురాలికి బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీయాలి. కార్మికులు ఎక్కడైతే పనిచేస్తారో అక్కడ రేకులతో షెడ్డు నిర్మాణం, స్నానం చేయడానికి బాత్రూమ్ తాత్కలికంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కార్మికుల పిల్లలు చదువుకు దూరం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వారానికి ఒకసారి ఖర్చుల కోసం సామానులకు కొంత డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. నెల తరువాత వారు పనిచేసిన వేతనానికి చెందిన డబ్బులు చేతికి లేదంటే వారు తీసిన బ్యాంకు ఖాతాలోకి తప్పనిసరిగా జమచేయాలి. దేవరకొండ నియోజకవర్గం లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇటుక బట్టీల వ్యాపారంపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.



## పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కకు బొజ్జయాదగిరి వినతి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మార్చి 5 ...విద్య, వైద్యం పేరుతో పేదల నుంచి లక్షలు వసూలు చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రి సీతక్కకు మంగళవారం దళిత జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ యాదగిరి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. నగరంలోని పలు చోట్ల ఉన్న ప్రైవేట్ సెక్టార్లలో విద్య, వైద్యరంగాల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ సామాన్యుడి నడ్డి విరుస్తూ ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రికి ఫిర్యాదు చేశారు. అనంతరం మంత్రి సీతక్కను బొజ్జయాదగిరి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్ష్యులు గుండె సంతప్, దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్, కార్యదర్శి భావండ్ల పల్లి గంగాధర్, బీసీ రాష్ట్ర నాయకులు ఎదునూరి సంతప్, సయుక్త కార్యదర్శి చేర్యాల బాలయ్య. మైనార్టీ నాయకులు సయ్యద్ మాజీద్, భార్గవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వేసవి కాలం దృష్ట్యా మున్సిపల్ పరిధిలో ప్రజలకు నీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాతగిన చర్యలు తీసుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 05 చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అధ్యక్షతన కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించడం జరిగింది. తదనంతరం మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్ట్యా మున్సిపల్ పరిధిలో ప్రజలకు నీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ తెలియజేశారు. ఎక్కడైనా ప్రైవేట్ బోరు ఉన్నట్లయితే వాటిని మున్సిపల్ కు అప్పగించినట్లయితే వాటి నిర్వహణ బాధ్యత మున్సిపల్ సంఘం తీసుకుంటుందని వాటిని ప్రజల సౌకర్యం నియోగించడం జరుగుతుందని తెలియజేశారు. మున్సిపల్ అధికారులతో ఒక ప్రణాళిక బద్ధమైన సరళలో పనులను గుర్తించి సత్వర చర్యలు చేపట్టడం వంటివి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ వెంకటేశ్వర్ నాయక్,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి,బత్తుల రాజలక్ష్మి,బండమీది మల్లేష్,అంతటి విజయలక్ష్మి, ఆలే నాగరాజు, కాసర్ల మంజుల, కోయడ సైదులు, దండ హిమబిందు, బొడిగె అరుణ, పోలోజు శ్రీధర్ బాబు, తాడూరి శిరీష, సుల్తాన్ రాజు, సందగళ్ళ విజయ, ఉబ్బు వరమ్మ, గోపగోని లక్ష్మణ్, కామిశెట్టి శైలజ, ఎండి బాబా షరీఫ్, డి వేణు కుమార్, మున్సిపల్ ఇంజనీర్ టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..




## రాజకీయాలు ఇంత దిగజారడానికి కారణం ఓటరు మహాశయులే

## పార్టీని నమ్ముకున్న పనిచేస్తున్న నాయకులకు ప్రజాప్రతినిధిగా అవకాశాలు కనుమరుగే

## వ్యాపారవేత్తలే రాజకీయ ప్రజాప్రతినిధులుగా నిలబడుతున్నారు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి రాజకీయాల్లో ఒకనాడు రాజకీయ పార్టీలకు పార్టీ విరాళాలుగా అందించేవారు వ్యాపారస్తులు పదుల నుంచి వందల కోట్లు పార్టీ కి ఇచ్చే వ్యాపారవేత్తలు.. తమ ఆలోచనలు మార్చుకున్నారు, పవర్ లో ఉంటే అధికారులు చెప్పుచేతల్లో ఉంటారనే బలమైన నమ్మకంతో పార్టీకి వందల కోట్లు ఆఫర్లు ఇచ్చి ,ఎంపీలుగా, ఎమ్మెల్సీలుగా, రాజ్యసభ సభ్యులుగా, వారే రంగంలో ఉంటున్నారు. రాజకీయాలు మారిపోయాయి అని అందరికీ తెలుస్తుంది. కానీ పార్టీ కోసం పని చేసే నాయకులకు ఎమ్మెల్యేగా ,ఎంపీగా, చివరికి సర్పంచ్ కూడా అవకాశాలు కనుమరుగైపోయాయి, అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఏది ఏమైనాప్పటికీ రాజకీయాల్లోకి వచ్చేది బడ వ్యాపారులు మాత్రమే వారి అనుచర ఘనంగా పనిచేస్తేనే పార్టీ నమ్ముకున్న నాయకులకు పూట గడిచే పరిస్థితి వచ్చింది, రాష్ట్రవ్యాప్తంగా నేటి రాజకీయాలు. ప్రజా ప్రతినిధిగా గెలవాలంటే "డబ్బు ఖర్చు పెట్టాలి "ఖర్చు పెట్టే వాడే ప్రజాప్రతినిధి. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేసింది కూడా ఇదే ,నేడు కాంగ్రెస్ ,బిజెపి కూడా చేస్తున్నది కూడా ఇదే కావడం విచిత్రం.? గ్రామ సర్పంచ్ నుంచి రాజ్యసభ సభ్యుల వరకు, పార్లమెంటు సభ్యుల వరకు కావాల్సింది" డబ్బు" డబ్బు"డబ్బు" దీనికి కారణం ప్రజలు, ఓటర్లు ఓటుకు ధర పెంచుతూనే ఉన్నారు వీళ్ళు పెంచుతున్న క్రమంలో రాజకీయాల్లోకి వ్యాపారవేత్తలు రాజకీయాల్లోకి రావడం సులువుగా మారింది. వాళ్లే ప్రజాప్రతినిధులుగా బడ వ్యాపారవేత్తలు నేడు మన ముందు ఉన్నారు. దీంట్లో తప్పు బిఆర్ఎస్ కానీ బిజెపి కానీ కాంగ్రెస్ కానీ ఏ పార్టీ తప్పులేదు ఓటర్ల తప్పిదమే, ప్రతి ఎలక్షన్లో ఓటుకు రేటు పెంచడం, పార్టీ కోసం పనిచేసే నాయకులు కార్యకర్తల, ఖర్చుల భారం కూడా వీటన్నిటికీ కారణం. అని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. నేటి రాజకీయాల్లో పార్టీ జెండాలు కట్టి ,స్తంభాలు ఎక్కి, పార్టీ ఎదుగుదలకు కృషిచేసిన నాయకులు రాజకీయాల్లో కనుమరుగు కావడం ఖాయం.! వార్డు మెంబర్ కావాలన్నా గ్రామ సర్పంచ్ కావాలన్నా ప్రజాప్రతినిధిగా ఏ అవకాశం కోరుకున్న నాయకుడు డబ్బు ఉండి తీరాలి.! వారికే ప్రజలు అవకాశం కల్పిస్తారు.! ప్రజలకు కావాల్సింది సేవ చేసే నాయకుడు కాదు.! ఎన్నికల్లో డబ్బు పంచె నాయకుడికే ప్రాధాన్యత ఇస్తున్నారు ఓటరు మహానుభావులు.! ఓటరు మారేవరకు.! రాజకీయాలు మారవు ఇది నగ్న సత్యం..వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్



## ప్రమాదానికి గురైన జి పి కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## సిఐటీయు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 5

విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు విద్యుత్తు స్తంభము పై నుండి పడిన జిపి కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ డిమాండ్ చేశారు.నాలుగు రోజుల క్రితం లోయ పెల్లి గ్రామంలో విధి లైట్లు వేస్తూ గ్రామపంచాయతీ కార్మికుడు రమేష్ ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం పై నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. మూడు రోజులపాటు ఇబ్రహీంపట్నంలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించడం జరిగింది. చికిత్స కోసం 80,000 దాకా ఖర్చులు అయ్యాయని అధికారులు మాత్రం ఎలాంటి ఆర్థిక సాయం చేయకుండా ఉండడంతో సిఐటియు తరపున అధికారులతో మాట్లాడటంతో నేడు తాత్కాలిక ఆర్థిక సాయం అందించారని కానీ అతని చికిత్సకు అయిన పూర్తి ఖర్చులు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికుడు మూడు నాలుగు నెలలు రెస్ట్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారని కావున ఈ మూడు నాలుగు నెలలు అతనికి వేతనాలు అందజేయాలని కోరారు.గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కరు అన్ని పనులు చేయాలని చెప్పడంతో రానటువంటి పనులను కూడా చేయించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో ఐదారు నెలలుగా వేతనాలు అందక కార్మికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఈరమల్ల వెంకటయ్య, టి ఆర్ ఎస్ వి నాయకులు జానయ్య, పంచాయతీ కార్మికులు కృష్ణ, కుమార్, శాలమ్మ పాల్గొన్నారు.ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం నుంచి పడి గాయాల పాలయిన రమేష్ ను పరమార్షించిన తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శి రు.15000 ఆర్థిక సహాయం. మంచాల తాహసిల్దారు ఎం వివి ప్రసాద్ రావు పంచాయతీ కార్యదర్శి శోభ గాయపడిన లోయపల్లి జి పి కార్మికుడు రమేష్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. తాత్కాలిక సాయం కింద గ్రామ పంచాయతీ నుండి రు.10,000 నగదు పంచాయతీ కార్యదర్శి శోభ అందజేశారు. తాహసిల్దారు ఎం వి వి ప్రసాద్ రావు వ్యక్తిగతంగా రు.5000లతో బియ్యం నూనె ఇతర నిత్యాసర వస్తువులు ఇప్పించడం జరిగింది.




## ఓయూలో సామాజిక స్టూడెంట్స్ ఆధ్వర్యంలో మాక్ అసెంబ్లీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 5.... 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్( ఎస్ టి ఎస్ ఏ) ఆధ్వర్యంలో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్లు ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొ.అర్జున్ రావు, ప్రొఫెసర్ చింత గణేష్, ప్రొ.గాలి వినోద్ కుమార్, ప్రొ,చంద్రు నాయక్ గారు,ప్రొ. కొండా నాగేశ్వర్,ప్రొ. వంశీదర్ పాల్గొన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తమ జ్ఞానాన్నీ వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా సామాజిక స్పృహను అందిస్తున్న ఎస్ టిఎస్ఏ విద్యార్థి సంఘానికి అభినందనలు తెలిపారు. ఎస్ టి ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళ అజయ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బిసి విద్యావంతులైన యువత తమ వర్గాల అభివృద్ధి కొరకు సామాజిక తెలంగాణ దిశగా పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో గవర్నర్ గా ప్రొ.చింత గణేష్, స్పీకర్ గా ప్రొ.గాలి వినోద్ కుమార్,ముఖ్య మంత్రి లక్ష్మిగారి ఆంజనేయులు ముదిరాజ్,ప్రతిపక్ష నేత గా కంచర్ల బద్రి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కుల గణన – ప్రాతినిధ్యం,బిసి లకు 50 శాతం రిజర్వేషన్ల కల్పన,ఉచిత విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలు,సంపద సమాన పంపిణి,నియోజక వర్గాల సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మనోజ్, కిరణ్ ,ప్రసాద్, సుధాకర్,సుమంత్, ఉదయ్,రాజు,బాబు,క్రాంతి, లావణ్య,విద్య, సమి,మధు పాల్గొన్నారు.

## ఉద్యకారులకు ఇంటి స్థలాలను ఇవ్వాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 05రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో ప్రారంభించబోయే గృహాలక్ష్మి పథకంలో తెలంగాణ ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యతగా 250 గజాల ఇంటిస్థలం, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూ,లను మొదటి విడతలోనే ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల పక్షాన ముఖ్యమంత్రి కోరుతున్నామని అన్నారు.తెలంగాణ ఉద్యమకారులు కట్టెల లింగస్వామి, బోయ లింగస్వామి, ఎస్.కె మున్నా, గరిశె మహేష్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం కోసం సమాచారాన్ని సేకరించడం సంతోషకరమైన విషయమే కానీ, గుర్తింపుతో పాటు 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూ,లు అలాగే ప్రభుత్వ పథకాలలో రాయితీలు కూడా కల్పించాలని కోరుతున్నాము.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలో అనేక కేసులు, లాఠీదెబ్బలు, జైళ్లు అనుభవించి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టు తిరిగి ఆర్థికంగా చాలా నష్టపోయాము. కావున ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గృహాలక్ష్మి పథకంలో మొదటి విడతలో మొదటి ప్రాధాన్యతగా ఉద్యకారులకు 250 గజాల ఇంటిస్థలం, స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షలరూ.ఇవ్వాలని కోరుతున్నామనిఅన్నారు.ప్రకటన తెలిపినవాళ్ళలో కట్టెల లింగస్వామి, బోయ లింగస్వామి, ఎస్.కె మున్నా, గరిశె మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి5 ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఏనుముల జయంత్(22)ఓ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. తన ఆత్మహత్య కు ఆసుపత్రి సూపర్డెంట్ రఘునాథ్,ఎస్ ఐ మై బెల్లి వేధింపులతోనే నేను ఆత్మహత్య చేసుకుంటున్నానని ఆరోపణలు చేస్తూ సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు.గత కొంతకాలంగా మెంటల్ గా ప్రవర్తిస్తున్నాడు అంటూపలు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఆసుపత్రి పక్కనఉన్న స్మశాన వాటిక గొడవ కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడని అతనిపై పలు సెక్షన్ కింద కేసు నమోదు చేసారని తెలుస్తుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## దేశంలో బ్యాంక్ లాకర్ల కొరత డిమాండ్, సప్లై మధ్య భారీ అంతరం

ఈ డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఈ క్రమంలో మన దేశంలో బ్యాంక్ లాకర్ల లభ్యత తగ్గిపోతోందని ప్రముఖ లాకర్ల స్టార్టప్ ఆర్మ్ ఓ నివేదికను అందించింది. దేశంలో డిమాండ్ కు అనుగుణంగా లాకర్ల లభ్యత లేదనిన ఆ నివేదిక స్పష్టం చేసింది. దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది.



# క్లీ వేజ్ షో మెరుపుల రీతు

పెళ్లి చూపులు సినిమాతో నటిగా మంచి పేరు దక్కించుకున్న రీతు వర్మ తెలుగు మరియు తమిళంలో పలు సినిమాల్లో నటించడం ద్వారా మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. ఈ మధ్య కాస్త స్లో అయిన రీతు వర్మ సోషల్ మీడియా ద్వారా మాత్రం రెగ్యులర్ గా అందమైన ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది.
తాజా ఫోటో షూట్ లో క్లీ వేజ్ షో తో అలరించింది. ఆకట్టుకునే అందం తో పాటు చాలా అందంగా ఫోజ్ ఇవ్వడంతో ముద్దుగుమ్మ రీతు వర్మ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. క్లీ వేజ్ షో మెరుపులతో రీతు వర్మ చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సహ నటిగా కెరీర్ ను ఆరంభించిన ఈ అమ్మడు హీరోయిన్ గా పెళ్లి చూపుల ద్వారా హిట్ అందుకుంది. ఆ తర్వాత వరుసగా హీరోయిన్ గా సినిమాలు చేస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదు. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తున్న నేపథ్యంలో మళ్లీ టాలీవుడ్ లో బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇంత అందంగా ఉన్నా కూడా రీతూ వర్మకు ఎందుకు ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే అందాల ఆరబోత చేస్తే కచ్చితంగా ముందు ముందు బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



# ఖడ్గమృగం తెచ్చి...నన్ను సొంతం చేసుకోండి

## నటి అనుపమ పరమేవ్వరన్ ఆఫర్

మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ బంపరాఫర్ ఇచ్చింది. తనకు ఒక ఖడ్గమృగాన్ని తెచ్చి బహుమతిగా ఇస్తే మీ సొంతం అయిపోతానని చెప్పేసింది. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎందుకంటే అనుపమ లాంటి అమ్మాయి ఆఫర్ ఇస్తే ఎవరు కాదంటారు చెప్పండి. కచ్చితంగా ఆ గిఫ్ట్ కొనిచ్చేస్తారుగా. ఇంతకీ అనుపమ ఏం చెప్పింది? అసలేం జరిగింది? మలయాళ 'ప్రేమమ్'తో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన అనుపమ.. 'అఆ' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'శతమానం భవతి', 'హలో గురు ప్రేమ కోసమే', 'కార్తికేయ 2' తదితర చిత్రాలు చేసింది. రీసెంట్‌గా రవితేజ 'ఈగల్'లో కీలక పాత్రలో కనిపించింది. ఈమె సూపర్ హాట్‌గా నటించిన 'టిల్లూ స్క్వేర్' త్వరలో థియేటర్లలోకి రానుంది. సినిమాల సంగతి పక్కనబెడితే సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటే అనుపమ.. అభిమానులతో టచ్‌లో ఉంటుంది. తాజాగా ఓ ఖడ్గమృగం పిల్లకి సంబంధించిన ఓ వీడియోని పోస్ట్ చేసి, దీన్ని ఎవరైనా తనకు బహుమతిగా ఇస్తే తను వాళ్ల సొంతమైపోతానని చెప్పింది. అంటే డేటింగ్ లేదా పెళ్లి చేసుకుంటానని ఫన్నీగా చెప్పింది. ఇప్పడీ క్యాప్షన్‌పై ఫన్నీ కామెంట్స్ వస్తున్నాయి.



# కుర్చీలో కాక పుట్టించే భంగిమలో!

ఇండియాలో స్వీడన్ బ్యూటీగా ఫేమస్ అయి ఎల్లి అవ్రామ్ సుపరిచితమే. 'మిక్కివైరస్' తో బాలీవుడ్ లో లాంచ్ అయిన అమ్మడి జర్నీ అటు పై నత్తనడకనే సాగింది. ఏడాదికో సినిమా చొప్పున..మధ్య మధ్యలో గ్యాప్ లతో కెరీర్ ని నెట్టుకొచ్చింది. ఏ దశలోనూ సొగసరి బిజీగా నటిగా మారింది లేదు. అలాగని ఖాళీగానూ లేదు. వచ్చిన అవకాశాలతో కెరీర్ ని ముందుకు సాగించింది. ఇటీవలే రిలీజ్ అయిన 'గణపత్' సినిమాలోనూ నటించింది. ఇక టెలివిజన్ షోస్..వెబ్ సిరీస్ ల్లో సైతం తనదైన మార్క్ వేసే ప్రయత్నం చేసింది. కానీ అక్కడా ఫలించలేదు. ప్రస్తుతానికి చేతిలో సినిమాలైతే లేవు. కొత్త అవకాశాల కోసం ఎదురు చూస్తోంది. అమ్మడు మళ్లీ సౌత్ లోనూ రాణించాలని సీరియస్ ప్రయత్నాలు చేస్తోంది.
అయితే తెలుగులో ఇంతవ రకూ లాంచ్ అవ్వలేదు. తమిళ్..కన్నడలో ఇప్పటికే అదృష్టాన్ని పరీక్షించుకుంది. ఇక చివరిగా టాలీవుడ్ ఛాన్స్ ఇస్తుందా? అని ఎదురు చూస్తుంది. అందుకు తగ్గట్టు తనని తాను సోషల్ మీడియాలో బాగానే ప్రమోట్ చేసుకుంటుంది.
బ్యూటీ గ్లామర్ డోస్ పరంగా ప్రత్యేకంగా ప్రూవ్ అవ్వాల్సిన పనిలేదు. స్వీడన్ నుంచి దిగిన బ్యూటీ కాబట్టి అందాల విందు వడ్డించడం కొత్తేం కాదు. తానేంటో కెరీర్ ఆరంభంలోనే ప్రూవ్ చేసింది. తాజాగా అమ్మడు ఇన్ స్టాలో కాక పుట్టించే స్నాప్ ఒకట వదిలింది. అందులో లో దుస్తుల్లో అందాల విందు చేసింది. జీన్స్ ప్యాంట్ పై గ్రీన్ కలర్ వింటరో కోట్ ధరించి ఎద అందాల్ని మాత్రం ఓపెన్ చేసేసింది. లో దుస్తుల్లో ఎల్లీ క్లీవేజ్ సెగలకి కుర్ర కారు ఫిదా అవుతున్నారు. గాజుకళ్ల బ్యూటీ కిల్లర్ లుక్ కి కిక్కు ఎక్కాల్సిందే. కుర్చీపై కాక పుట్టించే భంగిమ చూపు తిప్పగలమా? నేను ఎప్పటికీ మీ పాత బంగారమే అన్న రేంజ్ లో ఓ కొటేషన్ వదిలేసింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది. అభిమానుల హాట్ కామెంట్ల జోరు తగ్గడం లేదు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038